లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:296 శుక్రవారం ,19-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు..

## బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్



- అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు
- ధైర్యంతో సంస్కరణలు చేయడం చంద్రబాబుకే సాధ్యమన్న ఆర్థికమంత్రి పయ్యావుల
- ముఖ్యమంత్రికి అవార్డు రావడం రాష్ట్రానికే గర్వకారణమన్న అచ్చెన్నాయుడు
- టీమ్ వర్క్‌తోనే బిజినెస్ రిఫార్మర్ అవార్డు దక్కిందని సీఎం వ్యాఖ్య

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం పట్ల పలువురు మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చిన సీఎం చంద్రబాబు... 4వ సారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక... రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గడచిన 18 నెలల కాలంలో వివిధ సంస్కరణలు అమలు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేలా ఇప్పటే 25 పాలసీలు తెచ్చారు. దీంతో పాటు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతా తెరవాలని నిర్ణయించారు. ఇలాంటి అనేక పాలసీలను రూపొందించిన సీఎం చంద్రబాబుకు గుర్తింపుగా ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించింది. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్'గా సీఎం చంద్రబాబును దేశంలోని వివిధ ప్రముఖులతో కూడిన జ్యూరీ ఎంపిక చేసింది. గురువారం సచివాలయంలో జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అవార్డు వచ్చిన అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మంత్రులు, సీఎస్, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రిని అభినందించారు.

**ఏపీ అభివృద్ధి మంత్రం నాయుడుగిరి: మంత్రులు**

సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ అవార్డు రావడంపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... "ఎకనామిక్ టైమ్స్ సంస్థ సీఎం చంద్రబాబుకు ఈ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు తెలియజేస్తున్నా" అని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల మాట్లాడుతూ..."సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎకనామిక్ టైమ్స్ తమ పత్రికలో పేర్కొన్న హెడ్డింగ్ చదివితేనే గూస్‌బంప్స్ వస్తున్నాయి. ఒకప్పుడు ఈ రాష్ట్రం దాదాగిరిని చూసింది... అభివృద్ధికి దూరమైంది. ఇప్పుడు నాయుడుగిరిని చూస్తోంది... అభివృద్ధి వైపు వేగంగా పరుగులు పెడుతోంది. సంస్కరణలు చేపట్టాలంటే అసాధారణ ధైర్యం అవసరం. అలాంటి ధైర్యం టన్నుల కొద్ది సీఎం చంద్రబాబుకు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు 25 కొత్త పాలసీలను ప్రవేశపెట్టింది... ప్రతి రోజూ కొత్తగా ఆలోచించాలని సీఎం ప్రేరణ ఇస్తుంటారు. ముఖ్యమంత్రి ఒక జనరేషన్ ముందే ఆలోచిస్తారు. దేశంలో ఆర్థిక సంస్కరణలను తొలిసారిగా స్వీకరించిన రాష్ట్రంగా అప్పట్లో ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబుదే.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డితో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటీ

- పలు సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే చర్చ
-5.70 ఎకరాల భూమిలో రూ.400 లక్షల అంచనా వ్యయంతో సమగ్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి వినతి
- కోవూరు నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి విజ్ఞప్తి

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** కోవూరు నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా ఉన్న అంశాలపై కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అమరావతి సచివాలయంలో రాష్ట్ర రవాణా, యువజ, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని



మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

## ఛాంపియన్ రైతు పేరిట వినూత్న కార్యక్రమం - కలెక్టర్ హిమాన్షు శుక్లా

2

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** నెల్లూరు జిల్లాలో ఛాంపియన్ రైతు పేరిట వినూత్న కార్యక్రమం చేపట్టిన కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడించారు. ఛాంపియన్ రైతు ప్రాజెక్టుపై ప్రజెంటేషన్ ఇచ్చిన నెల్లూరు జిల్లా కలెక్టర్ శుక్లా. వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని వివరించిన హిమాన్షు. ప్రతీ గ్రామంలోనూ ఓ ఛాంపియన్ ఫార్మర్ ను ఎంపిక చేసి మిగతా వారికి అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. యాంత్రీకరణ పెంచటం, ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించటం, పంటల విలువ జోడింపు లాంటి ప్రక్రియలు చేపట్టామన్న నెల్లూరు కలెక్టర్. కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు పండించేలా చూస్తున్నామని వివరించిన హిమాన్షు శుక్లా. ప్రకృతి సేద్యం, యాంత్రీకరణ ప్రోత్సహించేలా కార్యక్రమం చేపట్టామన్న నెల్లూరు కలెక్టర్.

**ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...**

## కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టు

### కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టును వివరించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్. పౌష్టికాహారం విద్యార్థులకు వేడిగా, రుచిగా అందించేలా ఈ స్మార్ట్ కిచెన్ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించిన కడప కలెక్టర్. ప్రతీ మండలానికీ ఓ స్మార్ట్ కిచెన్ పెట్టి పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్న శ్రీధర్. స్మార్ట్ కిచెన్ కోసం 3 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్, బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశామని వివరించిన కడప కలెక్టర్. బేస్ కిచెన్ నుంచి ప్రతీ పాఠశాల 3 కిలోమీటర్ల లోపే ఉండేలా ప్రణాళిక చేసుకున్నామన్న



వివరణ. ప్రస్తుతం కడపలో 5 స్మార్ట్ కిచెన్లున్నాయని... జిల్లా వ్యాప్తంగా 33 స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పిన కలెక్టర్ శ్రీధర్. ఈ స్మార్ట్ కిచెన్ విధానం బాగుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రోత్సహించారని చెప్పిన శ్రీధర్.

## నీళ్లుంటేనే రైతుకు మనః శాంతి

### - విద్యుత్ కూడా ఆదా

- ఒక మీటరు మట్టం పెరిగినా ఎంతో మేలు
- వర్షాకాలం చివరి రోజుకి అన్ని రిజర్వాయర్లు నీటితో నిండాలి
- చిన్న చెరువులపైనా ప్రత్యేక దృష్టి
- కాలువల ఆక్రమణలు తొలగించండి
- నీటి తీరువా చెల్లింపుపై రైతులకు అవగాహన కల్పించాలి
- జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్

**అమరావతి, డిసెంబమర్ 18 (లక్ష్యం ప్రతినిధి):** రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెండోరోజు రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయిప్రసాద్ కలెక్టర్లకు కీలక అంశాలపై దిశానిర్ధేశం చేశారు. నీళ్లు సమృద్ధిగా లభించినప్పుడు రైతులకు మనఃశాంతి ఉంటుందని, నీటి సంరక్షణ అనేది అన్నిటికంటే అతిముఖ్యమైన అంశంగా జిల్లా కలెక్టర్లు భావించి జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు

# ప్రతిష్టాత్మక అవార్డు

- 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఎపి సిఎంను ఎంపిక చేసిన ఎకనమిక్ టైమ్స్
- చంద్రబాబును ఎంపిక చేసిన అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ

అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) : దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ... 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇస్తున్నట్టు ఎకనామిక్ టైమ్స్ ప్రకటించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



## రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజు షెడ్యూలు వివరాలు...

2

**(అమరావతి - లక్ష్యం ప్రతినిధి)**

ఉదయం 9:30 గంటలకు ఐదు జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల "ఉత్తమ ఆచరణలు, విజయగాథలను" పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించడంతో ప్రారంభమైంది. ఆ తరువాత "స్వర్ణ ఆంధ్ర ఏ 2047 %-% పది సూత్రాలు" పై సమగ్ర చర్చ జరిగింది. ఇందులో పేదరహిత ఆంధ్రం, నైపుణ్యాభివృద్ధి %ఒ% ఉపాధి, జనాభా నిర్వహణ, నీటి భద్రత, వ్యవసాయ%-%టెక్నాలజీ, గ్లోబల్ లాజిస్టిక్స్, ఇంధన వ్యయ తగ్గింపు, ఉత్పత్తి పరిపూర్ణత,

## అల్లూరి జిల్లాలో సూపర్ 50 ఇన్స్పిరేషన్ ఇంజిన్ ఆఫ్ నిర్మాణ్

అల్లూరి జిల్లాలో సూపర్ 50 ఇన్స్పిరేషన్ ఇంజిన్ ఆఫ్ నిర్మాణ్ పేరుతో అమలు చేసిన కార్యక్రమాన్ని ప్రజెంట్ చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్. పదో తరగతి విద్యార్థులకు మెంటారింగ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా కార్యాచరణ రూపొందించిన అల్లూరి జిల్లా కలెక్టర్.ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు టీచింగ్ ఎట్ రైట్ లెవల్ అనే విధానంతో నిర్మాణ్ రూపకల్పన. తెలుగు, ఇంగ్లీష్ ,లెక్కలు సహా అన్ని సబ్జెక్టుల్లో ఇప్పటి వరకూ 90 వేల మంది విద్యార్థులకు లబ్ది చేకూరిందన్నారు.

2

## ఉత్తమ విధానాలు - విజయగాధలపై ఆరుగురు జిల్లా కలెక్టర్ల ప్రెజెంటేషన్..

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఫౌండేషన్ లిటరసీ న్యూట్రిషన్ కు సంబంధించిన కార్యక్రమం గురించి వివరిస్తూ మార్గదర్శి పేరిట కెరీర్ అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. యాస్పిరేషనల్ ఇంజన్ నిర్మాణ్ కింద 2023 నుండి అన్ని పాఠశాలల్లో సూపర్ 50 కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.యాప్ ఆధారిత టెస్టులు నిర్వహించడం ద్వారా విద్యార్థులు మంచి మార్కులు పొందేలా కృషి చేసినట్టు చెప్పారు.పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలో ముస్తాబు పేరిట ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు ఈకార్యక్రమం ఎంతో దోహద పడిందన్నారు.వారి ద్వారా వారి కుటుంబ సభ్యుల్లో వ్యక్తిగత పరిశుభ్రత మెరుగుపడేందుకు అవకాశం కలిగిందన్నారు. ముస్తాబు కార్యక్రమం కింద అన్ని పాఠశాలల్లో విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కుని,తల సక్రమంగా దువ్వుకుని మాత్రమే పాఠశాల లోపలికి అనుమతించేలా ఆదేశాలు ఇచ్చామని ఇది మంచి ఫలితాలు వచ్చాయని, విద్యార్థులే కాక వారి కుటుంబాల్లో వ్యక్తిగత పరిశుభ్రత స్థాయి మెరుగు పడిందని వివరించారు.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ ఇది మంచి వినూత్న కార్యక్రమని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డిని అభినందించారు.ఈవిధాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలన్నిటిలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని ప్రకటించారు.10 వ తరగతి వరకు అనగా సుమారు 79 లక్షల మంది విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత మెరుగు పరుచుకునేందుకు వీలుకలుతుందన్నారు.అంతేగాక ఆయా విద్యార్థులకు చెందిన సుమారు 2 కోట్ల మందిలో ప్రభావం చూపుతుందని తెలిపారు.

3

## నాటు సారా తయాదారులపై ప్రత్యేక చర్యలు



### ఏలూరు జిల్లాలో మార్పు కార్యక్రమంపై వెట్రిసెల్వి

అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) ఏలూరు జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు మార్పు కార్యక్రమం అమలుపై ప్రజెంటేషన్ ఇచ్చిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రతేక ప్రజంటేషన్ అందజేశారు. నాటుసారా తయారీదారుల జీవితాల్లో మార్పు తెచ్చేలా ప్రాజెక్ట్ మార్పు అమలు

## సీఎం చంద్రబాబుకు స్టాండింగ్ ఓవేషన్

### తెలిపిన కలెక్టర్ల కాన్ఫరెన్స్

**లిఅమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** సీఎం చంద్రబాబుకు ఈ అవార్డు ప్రకటించడం చాలా గర్వంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. లవార్డును అందుకున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేలా కృషి చేస్తున్న చంద్రబాబుకు అభినందనలు.

**మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ...**

సీఎం చంద్రబాబుకు ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించడం దేశం మొత్తం చర్చనీయాంశమైంది. ఎకనమిక్ టైమ్స్ పెట్టిన హెడ్డింగ్ చూస్తేనే గూస్ బంప్స్ వస్తున్నాయి. ఈ రాష్ట్రం గతంలో దాదాగిరిని చూసింది... అభివృద్ధికి దూరమైంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు నాయుడుగిరిని



## ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

- నేడు ఆరుగురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ
- రేపు అనకాపల్లిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కు హాజరు

అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం 6 గంటలకు అమరావతి నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. నేడు ఢిల్లీలో వరుసగా ఆరుగురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్,

2

## అవార్డులు ఎప్పుడూ నేను తీసుకోలేదు..విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించా



## చంద్రబాబు నాయుడుకి పురస్కారం రాష్ట్రానికి గర్వ కారణం డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకం. చంద్రబాబు నాయుడు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం,

3

# సంపాదకీయం

## కాషాయంగా..అరుణం

కేరళలో భారతీయ జనతా పార్టీ వికసించడం ప్రారంభించింది. భారతీయ జనతా పార్టీకి ఇప్పుడు ఓ సీఎం ఫేస్ కూడా రెడీగా ఉన్నారు . కాకపోతే ఆ ఫేస్ ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నారు. కానీ బీజేపీతో దగ్గరగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నా లేనట్లేగానే వ్యవహరిస్తున్నారు. ఆయనే శశిథరూర్. రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలంటే.. ముఖ్యంగా ఎదుగుతున్న పార్టీకి ఓ బలమైన నాయకత్వం కావాలి. కేరళలో ఇప్పటి వరకూ అలాంటి నాయకత్వాన్ని బీజేపీ పలుమార్లు టెస్ట్ చేసింది. రాజీవ్ చంద్రశేఖర్, సురేష్ గోపి సహా చాలా మందిని ప్రయత్నించింది. ఏదీ వర్కవుట్ కాలేదు. కానీ శశిథరూర్ మాత్రం అందరి కంటే బెస్ట్ ఆప్షన్ అవుతారుకేరళలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు పాలకవర్గం సిపిఎం నేతృత్వం లోని ఎల్‌డిఎఫ్‌కు, విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని యుడిఎఫ్‌కు గట్టి షాక్ ఇచ్చాయి. చివరకు కేరళ రాజకీయ తెరపై 'కమలం' విరిసింది. రానున్న ఏప్రిల్ మే నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి కూడా అధికారం చేపట్టేలా ఈ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ప్రేరణ కలిగిస్తాయని ఎంతో కలలుగన్న ఎల్‌డీఎఫ్‌కు తీవ్ర ఆశాభంగం తప్పలేదు. గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నేతృత్వం లోని విపక్షానికే చోటు లభించడం అనూహ్య పరిణామం. 14 జిల్లా పంచాయతీల్లో ఒక్కో ఫ్రంట్ చెరి సమాన సంఖ్యలో సీట్లు దక్కించుకున్నాయి. గత రెండు దశాబ్దాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ప్రజలను ప్రభావితం చేయడంలో పాలకవర్గం ఎల్‌డిఎఫ్ రికార్డు నెలకొల్పినప్పటికీ, ఈసారి దశాబ్ద కాలంగా అధికారంలో లేని యుడిఎఫ్ పైనే ఓటర్లు సానుభూతి చూపించడం ప్రత్యేకంగా గమనించవలసి ఉంది. ప్రతి ఐదేళ్లకు ప్రభుత్వం మారే 50 ఏళ్ల సంప్రదాయాన్ని 2021 లో ఎల్‌డిఎఫ్ ఛేదించినా, ఈసారి ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగానే కనిపించింది. శబరిమల అయ్యప్ప క్షేత్రంలోని బంగారు ఆభరణాల చోరీ, ఆలయ యాజమాన్య బోర్డు ప్రెసిడెంట్ అయిన సిపిఎం నాయకుని అరెస్టు, ఆయనపై తదుపరి చర్య తీసుకోవడానికి అధికార పార్టీ సిపిఎం అంగీకరించకపోవడం ఇవన్నీ అయ్యప్ప భక్తులకే కాదు, ప్రజలకు కూడా తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. ఈ విషయం లో అలసత్వం చూపిస్తే తీవ్ర పరిణామాలుంటాయని యుడిఎఫ్ హెచ్చరించింది కూడా. ఇక కాంగ్రెస్ నేతృత్వం లోని యుడిఫ్ విషయానికి వస్తే యువజన కాంగ్రెస్ శాసనసభ్యునిపై అత్యాచార కేసులు ఉన్నప్పటికీ, స్థానిక విజయం అసెంబ్లీ ఎన్నికల ముందు యుడిఎఫ్‌ను మరింత బలోపేతం చేసిందని చెప్పవచ్చు. కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలున్నాయి. కానీ వాటి గురించి ప్రజలు పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వమే ఆ సమస్యను పరిష్కరించుకుంటుందని విడిచిపెట్టి యుడిఎఫ్‌కే పట్టం కట్టారు. దీన్ని గమనించి పార్టీలోని అంతర్గత కుమ్ములాటల చిక్కుముడులను అధిష్ఠాన వర్గం ముందు పరిష్కరించక తప్పదు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో ఎప్పటికప్పుడు పరిశీలించి, ఆమేరకు స్థానిక నాయకత్వాన్ని పటిష్టపర్చాలి. ప్రజల్లో పార్టీపై నమ్మకం పెంచాలి. ఈ విజయావకాశాన్ని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమకు తిరిగి ప్రజలు పట్టం కట్టేలా కాంగ్రెస్ నేతృత్వం లోని యుడిఎఫ్ గట్టిగా నిర్మాణాత్మక కృషి సాగిస్తేనే కొంతవరకు నెగ్గుకు రాగలుగుతుంది. తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఘన విజయం సాధించిన ఎన్‌డిఎ కూటమి కార్పొరేషన్ పాలనా పగ్గాలు చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకుంటోంది.. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో 45 ఏళ్లుగా ఎల్‌డిఎఫ్ పాలనే కొనసాగుతోంది. ఈసారి మొత్తం 101 వార్డుల్లో 50 వార్డులను బిజెపి (ఎన్‌డిఎ) గెల్చుకుంది. ఎల్‌డిఎఫ్‌కు 29 వార్డులు, యుడిఎఫ్‌కు 19 వార్డులు మాత్రమే దక్కాయి. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ఇంకా చాలా కాలం ఉన్నప్పటికీ తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈసారి గెలుపొందడానికి బిజెపి వ్యూహాలు రూపొందిస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ ఎల్‌డిఎఫ్ 99, విపక్షం యుడిఎఫ్ 41 స్థానాలు గెల్చుకోగా, త్రిస్సూర్ స్థానాన్ని ఎన్‌డిఎ దక్కించుకుంది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్‌డిఎ థర్డ్ ఫ్రంట్‌గా అవతరించకుండా ఉంటే స్థానిక సంస్థల విజయాలపై యుడిఎఫ్ మరింత ఉత్సాహంగా ఉండేది. రాష్ట్రంలో ఎక్కువగా ద్విపార్శ్వ సంకీర్ణ పోటీలు జరుగుతున్నాయి. ఈ పార్టీలు ఏ సమయంలో ఎటువైపు మొగ్గు చూపుతాయో చెప్పడం కష్టం. ఈ నేపథ్యంలో మూడవ ఫ్రంట్‌గా ఎన్‌డిఎ కూటమి అవతరించడం మిగతా పార్టీలన్నిటికీ గందరగోళంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. దేశంలోనే ఏకైక వామపక్ష పాలక రాష్ట్రంగా కేవలం తన వ్యక్తిత్వంతో ఆదర్శాన్ని పినరయి విజయన్ ప్రదర్శించారు. ఇప్పుడు ఓటు వాటాల పరంగా వారి ఉనికితో సంబంధం లేకుండా ఎల్‌డిఎఫ్ ఓడిపోవడం వామపక్ష పార్టీలను ఓ మూలకు నెట్టేసినట్టే అవుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సురేష్ గోపీ త్రిస్సూర్ లోక్‌సభ స్థానం నుంచి 74,686 ఓట్ల మెజార్టీతో చారిత్రాత్మక విజయం సాధించారు. బిజెపి ఏకైక ఎంపీగా నిలిచారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో త్రిముఖ పోటీకి నాంది పలికిందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి విజయావకాశాలు మెండుగా ఉంటాయని కాషాయ నాథులు అంచనా వేశారు. కానీ లోక్‌సభ ఎన్నికల ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై ఏమాత్రం పడలేదు. కమలనాథుల అంచనాలన్నీ తలకిందులయ్యాయి. 2020 నుంచి త్రిస్సూర్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు బిజెపికి తప్పుడు సంకేతాలనే అందిస్తున్నాయి. ఆనాడు త్రిస్సూర్ అసెంబ్లీలో బిజెపి 6, ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ చెరో 24 స్థానాలను సాధించుకున్నాయి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో త్రిస్సూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఇలాంటి ఫలితాలు రాకూడదని పార్టీలు అనుకుంటున్నాయి. ఏదేమైనా సిపిఎం పట్టు సడలి అరుణ కిరణాలు మసకబారుతున్నాయా? అన్నప్రశ్న ఎదురవుతోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన విజయాలతో బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో బలంగా పోటీ పడటం ఖాయంగా కనిపిస్తోంది. 2026లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తన ఓటు బ్యాంకును బీజేపీకి కోల్పోతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎప్..స్థానిక ఎన్నికల్లో అత్యధిక విజయాలు సాధించింది. ఇదే ట్రెండ్ కొనసాగితే.. ముక్కోణపు పోటీ జరుగుతుంది. అప్పుడు ముఖ్యమంత్రి అభ్యర్థులే కీలకం అవుతారు. శశిథరూర్ ..బీజేపీ సీఎం ఫేస్ గా నిలబడితే.. అదో అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. మోదీ, షాల రాజకీయాలను .. ఎవరూ తక్కువ అంచనా వేయలేరు.

## ఛాంపియన్ రైతు పేరిట వినూత్న కార్యక్రమం - కలెక్టర్ హిమాన్షు శుక్లా

(మొదటిపేజీ తరువాయి )

ఛాంపియన్ ఫార్మర్ అనే ఇనిషియేటివ్ బాగుంది. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షూ శుక్లాను అభినందిస్తున్నాను.శాఖలన్నీ ఇంటిగ్రేట్ చేసి రైతులకు ప్రయోజనకరంగా మార్చవచ్చనేది నిరూపించారు. మానవ వనరులు సద్వినియోగం చేసుకునేలా ఛాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ప్రయోగం బాగుంది. అమరావతిలోనే ఉండమని హిమాన్షును కోరాను... కానీ ఓ జిల్లాలో ఇంపాక్ట్ కలిగిస్తానని కలెక్టరుగా వెళ్లారు... చక్కగా పని చేస్తున్నారు. రైతు సేవా కేంద్రం, స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే ఇలాంటి విధానాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు అవగాహన కల్పించాలి. చాంపియన్ ఫార్మర్ల ద్వారా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడమో లేదా ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమో చేయండి. సీజనల్ పంటలతో పాటు హార్టికల్చర్ పంటలకు ఈ విధానాలను విస్తరించండి. రైతన్నా మీ కోసం కార్యక్రమం కూడా ఇటీవల రైతుల కోసం పెట్టాం. అంతిమంగా రైతులకు ప్రయోజనం దక్కాలి. వ్యవసాయ యాంత్రీకరణ క్లస్టర్ తో పాటు రైతులకు అందుబాటులో ఉండేలా చూడండి. రైతులకు వ్యయం తగ్గాలి, అత్యధిక ఆదాయం అందాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి )

వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర నౌకాయాన, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో భేటీ అవుతారు. కేంద్ర భాగస్వామ్యంతో రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులు, అమలు చేస్తున్న కార్యక్రమాలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తారు. తిరిగి శుక్రవారం రాత్రి అమరావతి చేరుకుంటారు. శనివారం అనకాపల్లి జిల్లాలో జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు..
# బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్

(మొదటిపేజీ తరువాయి )

పవర్ సెక్టార్ రిఫార్మ్స్‌కు శ్రీకారం చుట్టింది కూడా ఆయనే. ముఖ్యమంత్రి ఎప్పుడూ గుర్తింపు కోసం కాకుండా... ప్రజల సంతృప్తి కోసమే పని చేస్తారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. చంద్రబాబు నాయకత్వంతో కలిసి పని చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంది."అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.



**మంత్రివర్గ సహచరులు, అధికారుల క్రెడిట్‌తోనే అవార్డు: సీఎం చంద్రబాబు**

తనకు అవార్డు దక్కడంపై మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు అభినందనలు తెలపడంపై సీఎం స్పందించారు. ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తాను స్వీకరించలేదని, విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. 'ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, జిల్లా కలెక్టర్లదే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్‌గా నిలిచాం. ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 కొత్త పాలసీలతో పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నాం. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారు. ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని మరిచిపోలేం. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలరా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రం తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చాం... దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించింది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి స్పందనతో కలెక్టర్ల కాన్ఫరెన్స్ చప్పట్లతో మార్మోగింది.

## సీఎం చంద్రబాబుకు
# ప్రతిష్టాత్మక అవార్డు

(మొదటిపేజీ తరువాయి )

చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ ఎంపిక చేసింది. ఈసారి జ్యూరీలో భర్తీ గ్రూప్ చైర్మన్ సునీల్ భారతి మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఉదయ్ కోటక్, నారాయణ హెల్త్ వ్యవస్థాపకులు డాక్టర్ దేవిశెట్టి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి, టాటా ట్రస్ట్ చైర్మన్ నోయెల్ టాటా వంటి ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. జ్యూరీకి డెలాయిట్ సంస్థ సలహాదారుగా వ్యవహరిస్తోంది. ఈ అవార్డును గతంలో కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్ (2024), ఎస్. జైశంకర్ (2023), నిర్మలా సీతారామన్ (2021), మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడణవిస్ (2019), కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ (2017), పీయూష్ గోయల్ (2015) వంటి వారు అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడంపై ప్రముఖులు, మంత్రి వర్గ సహచరులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## నీళ్లుంటేనే రైతుకు మనః శాంతి విద్యుత్ కూడా ఆదా

(మొదటిపేజీ తరువాయి )

అందరి నీటి భద్రత (వాటర్ సెక్యూరిటీ ఫర్ ఆల్) అనే అంశంపై ఆయన జిల్లా కలెక్టర్ల సదస్సులో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. రాష్ట్రంలో అందరికీ నీటి భద్రత కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో చివరి వర్షపు రోజుకల్లా ఆయా జిల్లాలోని చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అన్ని రిజర్వాయర్లు, చెరువులన్నీ నీటితో నిండిపోయేలా చూడాలన్నారు. సాధారణంగా జిల్లాల్లో చిన్న రిజర్వాయర్లు, చెరువులు అన్నీ నింపుకోవాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 38,400 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులున్నాయని, ఇవన్నీ కూడా నీటితో నిండి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ ట్యాంకుల్లో 137 టీఎంసీల నీరు అందుబాటులో ఉందన్నారు. సాధారణంగా చెరువులు, కుంటలు వర్షాకాలంలో నిండకపోవడానికి కారణం వాటికి నీళ్లు తీసుకొచ్చే కాలువలు ఆక్రమణలకు గురవ్వడమేనన్నారు. జిల్లాల్లో ఇలా నీటిని తీసుకొచ్చే కాలువల ఆక్రమణలను తొలగించాలని సూచించారు.

**మీటరు మట్టం పెరిగితే 745 టీఎంసీల నీరు లభిస్తుంది**

భూగర్భ జలాల మట్టం పెంచుకోవడం ద్వారా మనం అనుకున్న అందరికీ నీటి భద్రత లక్ష్యాలు సాధించవచ్చని తెలిపారు. 1 మీటరు ఎత్తు భూగర్భ జలాల నీటి మట్టం పెరిగితే దాదాపు 745 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. వర్షాకాలం పూర్తయ్యే నాటికి ఆయా జిల్లాలో భూగర్భ జలాల మట్టం 3 మీటర్ల ఎత్తులో ఉండేలా చూసుకోవాలని, మిగిలిన కాలాల్లో ఈ మట్టం 8 మీటర్ల కంటే కిందకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. భూగర్భ జలాల వినియోగం ఎప్పుడూ కూడా 3 నుంచి 8 మీటర్ల మట్టంలోపు మాత్రమే ఉండాలన్నారు. భూగర్భ జలాల మట్టం పెరిగితే నీరు పుష్కలంగా లభిస్తుందని తద్వారా రైతులకు మనఃశాంతి కూడా కలుగుతుందన్నారు. నీళ్లకోసం లోతుగా బోరుబావులు తవ్వితే వాటిలో నీరు తోడే మోటార్లు తరచూ పాడైపోయి రైతులకు అధనపు భారం పడుతుందన్నారు. భూగర్భ జలాల మట్టం పెరగడం ద్వారా విద్యుత్తు వినియోగం కూడా గణనీయంగా ఆదా చేయొచ్చని తెలిపారు. ఒక మీటరు భూగర్భ జలాల మట్టం పెరిగితే దాదాపు 400 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం ఆదా చేయడానికి అవకాశముంటుందన్నారు.

**నీటి కాలువలు కలుషితం కానివ్వకండి**

సాగు, తాగు నీటి కాలువలు, నీటి వనరులు కాలుష్యకాసారాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఆయా జిల్లా కలెక్టర్లపైనే ఉందని సాయిప్రసాద్ అన్నారు. కొన్ని జిల్లాల్లో కొన్ని కాలువలు, నదుల్లో కొంతమంది కాలుష్య కారకమైన వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేస్తున్నారని, దీనివల్ల పలు కాలువలు పాడైపోతున్నాయని, ఇలా కాలువలు కాలుష్యం బారిన పడకుండా కాపాడాలని ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నీటి తీరువాపై అవగాహన కల్పించండి**

నీటి తీరువా (వాటర్ సెస్)ను రైతులు చాలా స్వచ్ఛందంగా చెల్లిస్తున్నారని, ఇప్పటికే గ్రామ సచివాలయలాల ద్వారా రైతులు రూ.90 కోట్లు చెల్లించారని తెలిపారు. ఈ నిధులు ఆయా జిల్లాల్లో సాగునీటి వనరుల నిర్వహణకు ఖర్చు చేస్తామన్నారు. రైతులు స్వచ్ఛందంగా నీటి తీరువా చెల్లించేలా గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, నీటి తీరువా చెల్లించడం వల్ల వారికి సాగునీటి పరంగా కలబోయే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు.

## రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజు షెడ్యూలు వివరాలు...

(మొదటిపేజీ తరువాయి )

స్వచ్ఛ ఆంధ్ర, దీప్‌టెక్ వంటి అంశాలు చర్చించారు. స్వల్ప విరామం తదుపరి నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి కార్యక్రమాలు, జాబ్ మేళాల అమలు ప్రగతి పై సమీక్ష జరిగింది. తదుపరి రెవెన్యూ మరియు ఆదాయ శాఖల పనితీరు, జిల్లాల వారీ ర్యాంకులు విశ్లేషించారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం లా %డ% ఆర్డర్ అంశంపై డీజీపీ శ్రీ హరిష్ కుమార్ గుప్తా మరియు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ వివరాలు అందజేశారు. ముగింపు సెషన్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లాల స్థాయిలో తీసుకోవలసిన చర్యలు, అభివృద్ధి%-%సేవా రంగాల్లో సమన్వయాన్ని మెరుగుపరచడం, ప్రభుత్వ పథకాల అమలులో వేగం మరియు పారదర్శకత పెంచడం తదితర అంశాలపై జిల్లా ఎస్పీలకు సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ప్రసంగంలో "వే ఫార్వర్డ్" గా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలను వివరించారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్2047 దిశగా ప్రతి శాఖకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో జీవన ప్రమాణాల మెరుగుదల, ఆర్థిక వృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, నైపుణ్యాభివృద్ధి, పేదరహిత సమాజం సాధనపై మరియు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఫలితాల ఆధారిత పాలనను అమలు చేయాలని సూచించారు. చివరగా సీనియర్ కలెక్టర్ ధన్యవాదాలుతో కాన్ఫరెన్స్ ముగిసింది.

## అల్లూరి జిల్లాలో సూపర్ 50 ఇన్స్పిరేషన్ ఇంజిన్ ఆఫ్ నిర్మాణ్

(మొదటిపేజీ తరువాయి )ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

-విద్యాశాఖ లాంచ్ చేసిన ఈ తరహా బెస్ట్ ప్రాక్టీసెస్ ను జిల్లా కలెక్టర్లే డ్రైవ్ చేయాలి.
- టెక్నాలజీ ద్వారా ఇన్నోవేటివ్ ఐడియాలతో ప్రజలకు ప్రయోజనం కలిగించాలి.
- విద్యాశాఖలో మంచి ట్రాన్స్‌ఫర్మేషన్ జరగాలి.
- విద్యార్థులు రాష్ట్రానికి దేశానికి, యావత్ ప్రపంచానికి భవిష్యత్ ఆస్తులు.
- కుప్పంలో విలువల బడి అనే కాన్సెప్టును కూడా ప్రారంభించారు.
- విద్యార్థులకు విలువలు నేర్పడంతో పాటు క్రీడలు కూడా నేర్పిస్తున్నారు.
- నాలెడ్జితో పాటు విద్యార్థులకు విలువలు కూడా చాలా ముఖ్యం.
- కలెక్టర్లు మరింత ఇంప్రూవ్డ్ మోడల్ తో ఈ తరహా కొత్త విధానాలు అమలు చేయాలని సూచించారు.

## నాటు సారా తయాదారులపై ప్రత్యేక చర్యలు

(మొదటిపేజీ తరువాయి )

చేసినట్టు వెల్లడించిన ఏలూరు కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టు మార్పు ద్వారా 140 నాటుసారా తయారీ గ్రామాల్లో స్పష్టమైన మార్పు కన్పించిందని వివరించిన వెట్రిసెల్వీ. నాటుసారా తయారీ కుటుంబాల ఆదాయం పెరిగేలా మైక్రో ఎంట్రప్రెన్యూర్స్ గా మారుస్తున్నామని చెప్పిన కలెక్టర్ వెట్రిసెల్వి.

**ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని అభినందించిన ముఖ్యమంత్రి.**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ప్రాజెక్టు మార్పు అనే ఓ వినూత్న ఆలోచన ద్వారా నాటు సారా తయారీ దారుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారు. కేవలం అరెస్టులు, కేసులతో వారి జీవితాల్లో మార్పు తీసుకురాలేం... ఇలాంటి కార్యక్రమాల ద్వారానే వారిలో మార్పు తీసుకురావచ్చని నిరూపించారు. ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయండి. ఎక్సైజ్ శాఖ కూడా దీనిపై వర్క్ అవుట్ చేయాలి. స్ఫూర్తిని ఇచ్చేలా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను అనుసరించండి. కేవలం నిధులతోనే అన్ని ఫలితాలను సాధించలేం. డ్రగ్స్ నియంత్రణపై కూడా దృష్టి పెట్టాలి. డ్రగ్స్ తీసుకునే వ్యక్తులను కూడా మార్చేలా ఉపాధి కల్పించండి.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డితో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటీ

(మొదటిపేజీ తరువాయి )

అదేవిధంగా ఇందుకూరుపేటలోని ఎం.కె.ఆర్ హైస్కూల్ ఆవరణలో ఉన్న 5.70 ఎకరాల భూమిలో రూ.400 లక్షల అంచనా వ్యయంతో సమగ్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ క్రీడా సముదాయం ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఆధునిక క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చి, క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా గతంలో మంజూరైనప్పటికీ ఇప్పటివరకు పూర్తి కాకుండా



నిలిచిపోయిన విడవలూరులోని ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం, కొడవలూరులోని ఏపీటిడబ్ల్యుఆర్ఐఈఎస్ పాఠశాలలో స్టేడియం, ఆట మైదానాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. పనుల ఆలస్యం వల్ల విద్యార్థులు, యువ క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.



# మేడిన్ ఏపీ

- జిల్లాకు కనీసం ఒక ఉత్పత్తిని గుర్తించాలి
- తద్వారా ఎంఎస్ ఎంఈలకు ప్రోత్సాహం
- పరిశ్రమల కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజ

లిఅమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) : రాష్ట్రంలో ప్రత్యేకంగా తయారయ్యే ఉత్పత్తులకు మేడిన్ ఆంధ్రప్రదేశ్ బ్రాండింగ్ గుర్తింపు వచ్చేలా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రొడక్ట్ పర్ఫెక్షన్ అంశంపై మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. ప్రతి జిల్లాలోనూ కనీసం ఒక విశిష్ట వస్తువునైనా గుర్తించాలని, వాటికి మేడిన్ ఆంధ్రప్రదేశ్ బ్రాండిగ్ కల్పించాలన్నారు. ఇప్పటికే అరకు కాఫీ, అనకాపల్లి ఏటి కొప్పాక బొమ్మలు, అనంతపురం సిల్క్ చీరలు కు మేడిన్ ఏపీ బ్రాండింగ్ ఉందన్నారు. ఇదే తరహాలో జిల్లాలో వివిధ రంగాల్లో తయారయ్యే కొన్ని ప్రత్యేక వస్తువులను గుర్తించి వాటికి మేడిన్ ఏపీ బ్రాండింగ్ పేరుతో విక్రయాలు పెరిగేలా చేయాలన్నారు. బ్రాండింగ్ ద్వారా ఎంఎస్ ఎం ఈలకు తగిన ప్రోత్సహించాలని, ఈ దిశగా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# 4.84 లక్షల ఉద్యోగాలు కల్పించాం

- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ప్రతి నియోజకవర్గంలో ఒక జాబ్ మేళా
- హెచ్ ఆర్డీ శాఖ కార్యదర్శి కోన శశిధర్

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 4,84,450 మందికి ఉద్యోగాలు కల్పించామని మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన గురించి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 4.84 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి నియోజకవర్గంలో ఒక జాబ్ మేళా నిర్వహించేలా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికి 1232 జాబ్ మేళాలు నిర్వహించాలని లక్ష్యం కాగా దాన్ని మించి 1483 జాబ్ మేళాలు నిర్వహించి, వీటి ద్వారా 99,665 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ఈ జాబ్ మేళాలలో 10,145 కంపెనీలు, సంస్థలు పాల్గొన్నాయని తెలిపారు.

**పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యం**

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా పని చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల డిమాండుకు తగ్గ నైపుణ్య వనరుల తయారు చేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 6,84,310 ఎంఎస్ ఎం ఈ సంస్థలు 21,668 ఉద్యోగాలు కల్పించాయని చెప్పారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా సంక్రాంతి కల్లా లక్ష మందికి ఏఐ విద్యా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నర్సింగ్ కరిక్యులమ్‌లో జర్మనీ భాష నైపుణ్యాలను కూడా అనుసంధానం చేశామన్నారు.

**10వ తరగతి ఫలితాలపై దృష్టి పెట్టండి**

రాష్ట్రంలోని 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టకుందని, ఇందుకోసం విద్యార్థుల కోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తూ, టెస్టులు పెడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం తమ జిల్లాలో ఎలా అమలవ్వుతోందని అనేది



జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని చెప్పారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ వంద రోజులు యాక్షన్ ప్లాన్ ఎంతో ఊతమిస్తుందని, రోజూ విద్యార్థులకు స్లిప్ టెస్టులు పెడుతున్నామని, విద్యార్థులందరూ ఈ పరీక్షలు రాస్తున్నారా లేదా అనేది కూడా పర్యవేక్షించాలని చెప్పారు.

## రెండో రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలపై కీలక చర్చ...

## 22ఏ భూములపై సమీక్ష

- 22ఏ భూముల వివాదాల పరిష్కారానికి హై ప్రయార్టీ ఇవ్వాలని సీఎం సూచన
- వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైనే మొదటి అజెండాగా చేపడతామన్న సీఎం చంద్రబాబు
- విశాఖపట్నంలో కొన్ని భూ వివాదాల్లో కొందరి రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందనే అంశంపై తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి తెచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- భూవివాదాల్లో పొలిటికల్ నేతల జోక్యాన్ని ఎంత మాత్రమూ సహించొద్దని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...

- పీజీఆర్ఎస్ గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కరించాలి
- పార్వతీపురం మన్యం జిల్లాలో రెవెన్యూ క్లీనిక్స్ పెట్టారు
- అన్ని రిజిస్ట్రేషన్ అండ్ ఆస్తి పత్రాలు డిజిటలైజేషన్ ప్రక్రియ జరుగుతోంది.
- లింక్ డాక్యుమెంట్సు డేటా వేర్ హౌసింగ్‌లో పెడుతున్నాం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ రికార్డులు నిర్వహణ అత్యుత్తమంగా నిర్వహించాం
- 2019-24లో భూ రికార్డులు అస్తవ్యస్తం చేశారు
- తమకు దక్కాల్సిన భూములు దక్కకుంటే... వాటిని లిటిగేషనులో పెట్టేందుకు భూములన్నీ 22ఏలో పెట్టి వివాదంలోకి నెట్టారు
- గత పాలనలో అస్తవ్యస్త పరిస్థితుల వల్ల ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు అన్నీ భూ వివాదాలకు సంబంధించే వస్తున్నాయి
- భూ సమస్యలను వందశాతం పరిష్కరించి ప్రజలకు సవ్యంగా డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన బాధ్యత కలెక్టర్లదే
- కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే ఈ భూవివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు...అవసరమైతే పీడీ యాక్టు పెట్టి కఠినంగా వ్యవహరించండి
- 22 ఏ భూముల విషయంలో సర్వే చేసి సెటిల్ చేయండి...జాయింట్ ఎల్పీఎం భూముల విషయంలో నిర్దేశిత గడువులోకా పూర్తి చేయండి
- భూవివాదాల పరిష్కారం చేసే బాధ్యతను ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్ల అప్పజెప్పండి.
- రాష్ట్రవ్యాప్తంగా భూవివాదాలు లేని పరిస్థితి ఉండాలి
- ప్రస్తుతం పెండింగులో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేద్దాం.
- ప్రింటింగ్ చేసిన చోటు నుంచే పట్టాదారు పాస్ పుస్తకం నేరుగా రైతుకు వెళ్లేలా చర్యలు తీసుకుందాం.
- రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లు కూడా నేరుగా యజమానులకు చేర్చేలా చర్యలు.
- హౌసింగ్ లో పొజిషన్ సర్టిఫికెట్లను కూడా త్వరితగతిన క్లియర్ చేసేయండి.
- 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలి.
- విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు లేకుండా చూడండి.
- భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలి.
- ఎట్టిపరిస్థితుల్లో నిందితుల్ని వదిలిపెట్టొద్దు. కఠినంగా చర్యలు తీసుకోండి.
- జిల్లాల వారీగా రెవన్యూ రిసిప్ట్స్ పై దృష్టి పెట్టండి.
- పన్ను ఎగవేతలు, మానిప్యులేషన్ లేకుండా కలెక్టర్లు చూడాలి.- ఒక్కరోజు కూడా మనం ఆదాయం కోల్పోవడానికి వీల్లేదు

# రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం పట్టాయి

- 5.5 శాతం తగ్గిన క్రైమ్ రేటు
- 16 జిల్లాల్లో గణనీయంగా తగ్గిన నేరాలు
- ఎస్సీ, ఎస్టీలపై నేరాల్లో 25 శాతం తగ్గుదల
- మహిళలపై నేరాలూ గణనీయమ తగ్గుదల
- డీజీపీ హరీష్ గుప్త

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్రంలో నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్త చెప్పారు. కలెక్టర్ల సమావేశంలో శాంతిభద్రతల అంశంపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాలు 5.5 శాతం తగ్గుదల నమోదైందన్నారు. 2023 డిసెంబరు నుంచి నవంబరు 2024 వరకు 110111 నేరాలు నమోదైతే, డిసెంబరు 2024 నుంచి నవంబరు 2025 మధ్య కాలంలో 104095 నేరాలు నమోదయ్యాయని తెలిపారు. ప్రధానంగా 26 జిల్లాల్లో నేరాల చాలా తక్కువగా



నమోదయ్యాయని చెప్పారు. ఇందులో గొడవలు, అల్లర్లు వంటి సంఘటనలు గణనీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 52.4 శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. ఎస్సీ ఎస్టీలపైన నేరాలు తగ్గాయని చెప్పారు. గత ఏడాదితో పోల్చితే ఈ నేరాలు 22.35 శాతం తగ్గాయని చెప్పారు. మహిళల భద్రత కూడా పెరిగిందని చెప్పారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ లో 4శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. అదృశ్యమైన మహిళల ఆచూకీ కనుగోనడంలో కూడా పోలీసు శాఖ విశేష కృషి చేసి ఫలితాలు రాబడుతోందన్నారు. నాలుగు నెల కాలంలో మొత్తం 2,483 మంది అదృశ్యమైన మహిళల ఆచూకీ కనుగొన్నామని, అందులో 1177 మంది యువతులున్నారని తెలిపారు. నేరాలలో 56 శాతం మేర డిటెక్షన్ రేటు ఉందని, 55 శాతం మేర రికవరీ రేటు సాధించామన్నారు. ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాలు సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీ కెమెరాల అనుసంధానం పటిష్ట పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయన్నారు. విజయవాడ నగరంలో నిఘా కోసం 10వేల సీసీ కెమెరాలతో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## రిమ్స్ లో తొలగించిన శానిటేషన్ కార్మికులను తీసుకోవాలని కడప ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

**కడప బ్యూరో డిసెంబర్,18 (లక్ష్యం న్యూస్):** కడప రిమ్స్ ప్రారంభం నుంచి పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను, సూపర్వైజర్స్ ను తొలగించడం దుర్మార్గమని వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా ప్రయత్నం చేయాలని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కి గురువారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ సిఐటియు నగర్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య చంద్రారెడ్డిలు ఆప్కాస్ జిల్లా అధ్యక్షుడు పవన్ తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ రిమ్స్ ప్రారంభం నుంచి పనిచేస్తున్నారని తెలిపారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి 62 సంవత్సరాల నుంచి ఇంకా పెంచాలని ఆలోచనలో ఉన్నట్టు పేపర్ కు వస్తున్నదని గుర్తు చేశారు. కానీ కాంట్రాక్టర్ మాత్రం 50 సంవత్సరాల లోపు ఉన్నవారిని తీసేయాలని చెప్పడం దుర్మార్గమని తెలిపారు. ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ పేరుతో సూపర్వైజర్లను 15 మందిలో రోడ్లమీద నెట్టయ్యడాన్ని సరైనది కాదని తెలిపారు. అందుకు సమానమైనటువంటి ఉద్యోగం కల్పించాలని కోరారు. కొత్త నిబంధనల ప్రకారం 18600 ఇవ్వాల్సి ఉండగా కేవలం కొందరికి 13000/, మరికొందరికి 13500 /కొందరికి ఈ విధంగా తగ్గించి వేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ ఫోను 13960, రూపాయలు ఇవ్వాలన్నారు. కానీ ఆ విధంగా ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా కట్టడం లేదని తెలిపారు. డిక్లరేషన్ పేరుతో సంతకం పెట్టినటువంటి



వారికి మాత్రమే వేతనాలు వేయడం లేబర్ ఆక్ట్ కు పూర్తిగా భిన్నమైనదని తెలిపారు. ఇలాంటి కాంట్రాక్టర్ పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు ముఖ్యంగా పద్మావతి హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి మహేష్ హరి వెంకటసుబ్బయ్య నాగేంద్ర విజయ అన్నమ్మ రాజమ్మ పెంచలమ్మ నాయకత్వం ఉదయ్ విజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో రిమ్స్ జిజిహెచ్ లో పనిచేస్తున్న శానిటేషన్ సూపర్వైజర్ కార్మికులు పాల్గొన్నారు. స్పాంటెనెన్స్ గా స్పందించిన కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి స్పాంటెనెన్స్ గా స్పందించారు. ఎమ్మెల్యే మాధవిరెడ్డి మాట్లాడుతూ రిమ్స్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను ఎవరిని తొలగించవద్దని మాట్లాడతానని ఇంటి దగ్గరికి వెళ్ళిన సిఐటియు కార్మిక నాయకత్వానికి స్పష్టమైన హామీ ఇచ్చారు.

## కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టు

## కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

(మొదటిపేజీ తరువాయి )

**ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...**

కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ప్రాజెక్టు దేశానికే మోడల్ గా మారిందన్నారు. స్మార్ట్ కిచెన్... స్మార్ట్ హెల్త్... స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈ విధానాన్ని తీర్చిదిద్దాలి. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్ కిచెన్లను సందర్శించాలి. స్మార్ట్ కిచెన్ ద్వారా తాజా, రుచికరమైన ఆహారం అందించటం, న్యూట్రిషనిస్టుల సహకారం తీసుకోవటం మంచి ఆలోచన. నాచురల్ ఫార్మింగ్ ను కూడా దీనికి ఇంటిగ్రేషన్ చేయటం చాలా బాగుంది. స్మార్ట్ కిచెన్ కు సర్టిఫికేషన్ కూడా తీసుకోవటం అభినందనీయం, టీటీడీ తరహాలోనే తనిఖీ వ్యవస్థ ఉండాలి. రైతు బజార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులు రావాలి. సర్టిఫికేషన్ తో పాటు డోర్ డెలివరీ వచ్చేలా ఉండాలి. స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్ వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందించాలి. కడపలోని అన్ని స్కూళ్లల్లో చిన్నారులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించండి.

**మంత్రి లోకేష్ మాట్లాడుతూ...**

కడపలోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు చూపించాం. ధర్మేంద్ర ప్రధాన్ కు స్మార్ట్ కిచెన్ విధానం నచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. స్మార్ట్ కిచెన్ల నిర్మాణం కోసం భూములను పరిశీలించాలి.

# ఉత్తమ విధానాలు - విజయగాధలపై ఆరుగురు జిల్లా కలెక్టర్ల ప్రెజెంటేషన్..

(మొదటిపేజీ తరువాయి )

ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ జిల్లాల్లోని 16 మండలాల్లో ఐడి లిక్కర్ ప్రభావిత గ్రామాల్లోని 226 కుటుంబాలను గుర్తించి ప్రాజెక్టు మార్పు పేరిట కార్యక్రమాన్ని చేపట్టి వారిలో మద్యం అలవాటును దూరం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. వారికి లైవ్లీ హుడ్ కార్యక్రమం కింద బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు. ఏలూరు జిల్లాను ఐడి లిక్కర్ రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని చెప్పారు. ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా కలెక్టర్ షిమాన్షు శుక్ల రైతులకు సంబంధించి చాంపియన్ ఫార్మర్ పేరిట ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ముఖ్యంగా రైతుల్లో వ్యవసాయ యాంత్రీకరణ పట్ల పూర్తి అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇందుకై 45 రకాల వివిధ యాంత్రీకరణ పనిముట్లను గుర్తించి వాటిపై రైతుల్లో అవగాహన కలిగించేందుకు తెలుగులో కరపత్రాలు ముద్రించి రైతులందరికీ సర్కులేట్ చేశామని వివరించారు. అదే విధంగా వేరుశెనగ కు వాల్యూ ఎడిసన్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ సిహెచ్. శ్రీధర్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించి జిల్లాలో స్మార్ట్ కిచెన్ అనే వినూత్న కార్యక్రమాన్ని హబ్ అండ్ స్పోక్ విధానంలో అమలు చేస్తున్నట్టు వివరించారు. విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన ఆహారాన్ని అందించే లక్ష్యంతో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ హైదరాబాదు మరియు కొంత మంది పౌష్టికాహార నిపుణుల సహకారంతో ఈవిధానాన్ని విజయవంతంగా అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈకార్యక్రమం విజయవంతంగా అమలుకు ప్రకృతి సేద్యం ద్వారా పంటలు సాగు చేసే రైతులను దీనితో టైప్ చేసి వివిధ రకాల కూరగాయలు స్మార్ట్ కిచెన్ కు నిరంతరం సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రతి మండలంలో ఈస్మార్ట్ కిచెన్ విధానం సమర్థవంతంగా అమలు జరిగేలా మండలాల వారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేసి విజయవంతంగా అమలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని వివరించారు. ఈ అంశంపై సిఎం చంద్రబాబు నాయుడు స్పందించి ఇదొక మంచి వినూత్న కార్యక్రమని ఇది రాష్ట్రానికే గాక దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. చివరగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రెవెన్యు రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. వివిధ రెవెన్యూ రికార్డులు అన్నిటినీ డిజిటలైజేషన్ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు.

## సీఎం చంద్రబాబుకు స్టాండింగ్ ఓవేషన్ తెలిపిన కలెక్టర్ల కాన్ఫరెన్స్




(మొదటిపేజీ తరువాయి )

చూస్తోంది...అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. సంస్కరణలు చేపట్టాలంటే చాలా ధైర్యం కావాలి.. సీఎం చంద్రబాబుకు టన్నుల కొద్ది ధైర్యం ఉంది. మొత్తంగా కూటమి పాలనలో 25 కొత్త పాలసీలు తెచ్చారు. ముఖ్యమంత్రి నుంచి చాలా నేర్చుకుంటున్నాం. ప్రతి రోజూ కొత్తగా ఆలోచన చేయాలనే సీఎం చెబుతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ జనరేషన్ ముందే ఆలోచిస్తారు. ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకుంది మొదటి రాష్ట్రంగా నాడు ఏపీని నిలిపారు. పవర్ సెక్టార్ రిఫామ్స్ తెచ్చింది చంద్రబాబే. సీఎం చంద్రబాబు గుర్తింపు కోసం ఎప్పుడూ ఆరాటపడరు... ప్రజల సంతృప్తి కోసమే పని చేస్తారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. ఇప్పటి వరకు కేంద్రంలో ఉన్న వాళ్లకే ఈ అవార్డు ఇచ్చారు... ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికి తొలిసారిగా ఇచ్చింది చంద్రబాబుకే. సీఎంతో కలిసి పని చేస్తున్నందుకు మాకెంతో గర్వంగా ఉందని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు మంత్రివర్గ సహచరులు కరతాళధ్వనులతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అభినందరలు తెలిపారు.

## అవార్డులు ఎప్పుడూ నేను తీసుకోలేదు..విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించా

(మొదటిపేజీ తరువాయి )

**- ఎకనామిక్ టైమ్స్ అవార్డుపై కలెక్టర్ల సదస్సులో స్పందించిన ముఖ్యమంత్రి**

లిఅమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) : ఈ తరహా అవార్డులు ఎప్పుడూ నేను తీసుకోలేదు. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించాను. ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, కలెక్టర్లదే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది. ఎ న్ని సా ర్ ్ల నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్ గా ఉన్నాం. మనం ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 పాలసీలను తీసుకువచ్చి పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నాం. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారు... ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదు. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం చేసి చూపిస్తున్నాం. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రమూ తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చాం... దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించింది. అందుకే ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ను అమలు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# 2029 నాటికి అందరికీ అ..ఆ..లు

- అక్షర ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం
- ఈ ఏడాది 25 లక్షల మందికి అక్షరాస్యత

**అమరావతి, డిసెంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** అ...అక్షర...ఆ...ఆంధ్రప్రదేశ్ పేరిట 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 72.6 శాతం అక్షరాస్యత ఉందని చెప్పారు. రాష్ట్రంలో 81 లక్షల మంది నిరక్షరాస్యులున్నారని వారందర్నీ వచ్చే మూడేళ్లలో అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యలుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జిల్లాలో కలెక్టర్లు అక్షరాస్యత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. స్వయం సహాయక సంఘాల్లో చదువుకున్నవాళ్లను గుర్తించి వారితో ఆయా ప్రాంతాల్లో అక్షరాస్యత కార్యక్రమం వాలంటీర్లుగా వినియోగించుకోవాలని సూచించారు.

# చంద్రబాబు నాయుడుకి పురస్కారం రాష్ట్రానికి గర్వ కారణం డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

(మొదటిపేజీ తరువాయి )

నవ తరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలన విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తన అభినందనల సందేశంలో వ్యాఖ్యానించారు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,19-12-2025

## యుటిఎఫ్ గోపవరం మండల కమిటీ ఎన్నిక

### -అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్.మస్తాన్ వలి ఎం.రామచంద్రయ్య



ఎస్.మస్తాన్ వలి, మండల అధ్యక్షులు.



ఎం.రామచంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి.

**బద్వేలు డిసెంబర్,18 (లక్ష్యం న్యూస్):**
యుటిఎఫ్ గోపవరం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. శుక్రవారం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.మండల గౌరవాధ్యక్షులుగా మాతంగివెంకటసుబ్బయ్య అధ్యక్షులుగా ఎస్.మస్తాన్ వలి సహాధ్యక్షులుగా వై.వెంకటరమణ జి.అనురాధ ప్రధాన కార్యదర్శిగా ఎం.రామచంద్రయ్య, ట్రెజరర్ గా బి.ఓబన్న, మండల కార్యదర్శులుగా పి.మల్లేశ్వర్ రెడ్డి, కె.నరసింహులు, ఎం.రమేష్, బి.కమలమ్మ, ఎం.రమణయ్య, నరసింహులు పి.రామనరసారెడ్డి, కె.వి.ఎన్.సాహితి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వీరదాసరి క్రిస్టఫర్, పి.తిరుపాల్ రెడ్డి ఎం.రామచంద్రయ్య ఎస్.మస్తాన్ వలి పి.విశ్వనాథ్ రెడ్డి పి.నరసింహులు ఎ.రాఘవేంద్ర సి.వి.రమణ, ఎం.వెంకటసుబ్బయ్య, పి.సి.హెచ్.వెంకటరమణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి ఎం.రామచంద్రయ్యలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యారంగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామన్నారు.ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కుగ్లర్ ఫిజియోథెరపీ కళాశాలలో ఘనంగా

### ఫ్రెషర్స్ డే వేడుకలు




**గుంటూరు డిసెంబర్ 18 (లక్ష్యం న్యూస్)**
ఏసీ లా కళాశాల ఆవరణలోని కుగ్లర్ మెమోరియల్ ఫిజియోథెరపీడిగ్రీకళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్వేడుకల తోపాటు ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా సాగాయి. కళాశాల కరస్పాండెంట్ బెంజిమీన్ హనోకు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే నజీర్ తో పాటు ఏపీ హెల్త్ కేర్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ప్రిన్సిపల్ పుష్ప ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో అతిథులతో పాటు బెంజిమన్ మాట్లాడారు. ఫిజియోథెరపీ రంగం మరింతగా ఇప్పుడు విస్తరించిందన్నారు. ఆధునిక జీవన శైలితోఉబకాయం, నొప్పులు వాపులు పెరిగి ఫిజియోథెరపిస్టులఅవసరం, ఆవశ్యకత పెరిగింది అన్నారు. దాంతోపాటు ప్రమాదాల సంఖ్య పెరిగిపోయి ఎక్కువమంది అవయవ లోపానికి గురై ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. ఈ నేపథ్యంలో వారికి చికిత్స అందించాల్సిన బాధ్యత ఫిజియోథెరపిస్టులపై పడిందన్నారు. ఈ నేపథ్యంలో ఫిజియోథెరపిస్టు విద్యార్థులు ఉత్తమంగా రాణించి భవిష్యత్తులో మరింత ఉన్నతికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు .దైవ ప్రార్థనలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచుకున్నారు. క్రీస్తు మహిమను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ విద్యార్థినులు ,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఫ్రెషర్స్ విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బెంజిమన్ హనోకు,ఇతర అతిథులు బహుమతులు అందించారు.

## గుండెపోటుతో ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ మృతి

**ఏ.ఆర్.ఎస్.ఐ మృతి పట్ల కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్.పి**





**కడప డిసెంబర్,18(లక్ష్యం న్యూస్):**
కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎం.టి విభాగంలో ఏ.ఆర్.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న పి.వసంత్ కుమార్ గురువారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు. ఏ.ఆర్.ఎస్.ఐ మృతి పట్ల జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఏ.ఆర్.ఎస్.ఐ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.వీధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ స్వగృహం కడప నగరం భాకరాపేట స్వామి నగర్ లోని పార్థివ దేహానికి పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న వసంత్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఏ.ఆర్.ఎస్.ఐ పి.వసంత్ కుమార్ 1992 బ్యాచ్ కు చెందిన వారు. భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు

## తమవంతు ఆర్థిక సాయం



**కొల్లిపర డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**
కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకురాలు ఏమినేను ఆదాము అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి ఆదాము కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, జుశ వీూజ, గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి ఆదాము కుటుంబానికి

## ముఖ్యమంత్రి గారూ! నిరుద్యోగ భృతి ఎప్పుడు-డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి.

**బద్వేలు డిసెంబర్,18 (లక్ష్యం న్యూస్):**
నిరుద్యోగ భృతి హామీని ఎప్పటి నుండి అమలు చేస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. గురువారం బద్వేలులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు కల్పిస్తామని ఉద్యోగం వచ్చినంతవరకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చాయి. సూపర్ సిక్స్ హామీలలో ఇది ప్రధానమైన హామీ. యువత ఈ హామీని నమ్మి కూటమి పార్టీలకు ఓటువేశారు గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేటందుకు ఇది ప్రధానమైన కారణం. కానీ దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఈ హామీ అమలు కాలేదు. 3000 రూపాయలు కాదు కదా మూడు పైసలు కూడా ఇవ్వలేదు. ఈ 18 నెలల్లో ఒక్కొక్క నిరుద్యోగికి 54000 రూపాయల చొప్పున ప్రభుత్వం ఎగ్గొట్టింది,నిరుద్యోగిత శాతం ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువగా ఉండడం సోచనీయం నిరుద్యోగిత శాతం జాతీయ స్థాయిలో 5.2 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్లో 8.2 శాతంగా ఉండడం గమనార్హం. పురుషుల్లో 7.2% ఉండగా మహిళల్లో 10.1 శాతం ఉంది.మన పొరుగు రాష్ట్రాలైన తెలంగాణలో నిరుద్యోగిత శాతం 5.7 శాతం కర్ణాటకలో 2.8%, తమిళనాడులో 2.8% కేరళలో 8 శాతం ఉండగా మన రాష్ట్రంలో 8.2 శాతం ఉంది,యువతను నమ్మించి మోసగించడం భావ్యం కాదు ఇప్పటికైనా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు



కృషి చేయాలని ,వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి అమలు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి అచ్యుతరాజు కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ శాఖ అధ్యక్షులు పగడాల నరసింహులు, బద్వేలు గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.బుడిగి రామసుబ్బారెడ్డిని పరామర్శించిన తులసి రెడ్డి బద్వేలు కు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు బుడిగి రామసుబ్బారెడ్డి ఇటీవల తిరుపతిలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డి గురువారం బద్వేలులో బుడిగి రామసుబ్బారెడ్డిని పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు బుడిగి రామసుబ్బారెడ్డి త్వరగా మామూలు పరిస్థితికి రావాలని ఆకాంక్షించారు కాంగ్రెస్ నాయకులు అచ్యుత రాజు పగడాల నరసింహులు సుధాకర్ రెడ్డి బాసు అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న బండారు వెంకటేశు చిన్నకోట్ల నాగరాజు నామా వినయ్ రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యను ప్రైవేటీకరించడందుర్మార్గం



**గుంటూరు డిసెంబర్ 18 (లక్ష్యం న్యూస్)**
ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించి, పేద సామాన్య వర్గాలకు వైద్య విద్యను దూరం చేయవద్దని సిపిఐ డిమాండ్ చేసింది.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను PPP విధానంలో ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతులకు అప్పగించే నిర్ణయం పేద, మధ్యతరగతి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. గతంలో జీవోలు 590, 107, 108లను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి నేతలు ఇప్పుడు మాట తప్పి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానంతో వైద్య విద్య ఖర్చు పెరిగి, సామాన్యులకు అందని ద్రాక్షగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పూర్తిగా ప్రజా ప్రయోజనాల కోసం కొనసాగించాలని డిమాండ్ చేశారు.జన విజ్ఞాన చైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసే యతనాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. వైద్య విద్యను సామాన్య మధ్య తరగతివర్గాలకు దూరం చేయవద్దని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాలాద్రి మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలలతో పాటు ఇతర ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించడం అంటే పెట్టుబడిదారులకు వత్తాసు పలకడమే అన్నారు. వైద్య విద్య ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు అందని ద్రాక్షల మారుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ కుటీల యత్నాన్ని విరమించుకోవాలని మాల్యాద్రి డిమాండ్ చేశారు. సిపిఐ నగర కార్యదర్శిఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడారు .ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించి పేద బలహీన వర్గాలకుతీరని అన్యాయం చేయవద్దని హితవుపలికారు. ఉపేక్షిస్తే సిపిఐ మరింత ఆందోళనకుదిగుతుందనిఅరుణ్ కుమార్ హెచ్చరించారు.

## బాలారిష్టాలను అధిగమించి నూతన సీసీ రోడ్డు ప్రారంభం,

**గుంటూరు డిసెంబర్ 18 (లక్ష్యం న్యూస్)**
పలు అవరోధాలు ఎదురైనప్పటికీ ముత్యాల రెడ్డి నగర్ పదో లైన్ సీసీ రోడ్ నిర్మాణాన్నిపూర్తిచేసి ఎట్టకేలకు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే మాధవి వెల్లడించారు.దాంతో నాలుగు కాలనీ వాసుల కల సాకారం అయిందని ఆమె అన్నారు.పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువారం 45వ డివిజన్ ముత్యాలరెడ్డి నగర్ 10వ లైన్‌లో రూ.1కోటి,89లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని, అలాగే హనుమయ్య నగర్‌లో రూ.55లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘనంగా నిర్వహించారు.45వ డివిజన్ ముత్యాలరెడ్డి నగర్ నుంచి చైతన్యపురి కాలనీ వరకు దాదాపు 500మీటర్లకు పైగా విస్తరించిన ఈ రోడ్డు కోసం అనేక అవరోధాలను ఎదుర్కొన్నామన్నారు. మొదట శంకుస్థాపన అనంతరం కాంట్రాక్టర్లు సగం పనులు చేసి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు మూడు నెలల పాటు ఈ పనిపై పోరాటం చేసి, మళ్లీ రీ-టెండర్‌కు వెళ్లి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేపట్టాల్సి వచ్చిందన్నారు. మొత్తం ప్రక్రియ ఒక చిన్న యుద్ధంలా సాగి, దాదాపు ఆరు నెలల తర్వాత ఈరోజు ప్రజలకు నాణ్యమైన సీసీ రోడ్డు అందించే స్థితికి వచ్చాము” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ అభివృద్ధి పనుల్లో కీలక పాత్ర పోషించిన 45వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావుని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఆయన పట్టుదలతో పోరాడి, స్థానిక ప్రజలకు ఈ అద్భుతమైన సీసీ రోడ్డు అందించడంలో ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. ఈ రోడ్డు



ప్రారంభంతో ముత్యాలరెడ్డి నగర్‌తో పాటు చుట్టుపక్కల కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత ఐదు సంవత్సరాల్లో 45వ డివిజన్‌లో ఒక్క చిన్న రోడ్డు గానీ, కాలువ గానీ వేసుకోలేని పరిస్థితి ఉందని గుర్తుచేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిస్థితి పూర్తిగా మారిందని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మొత్తం ఎటు చూసినా అభివృద్ధి పనులతో ముందుకు సాగుతుండటం ఎంతో ఆనందంగాఉందని మాధవి అన్నారు.ఈ రోడ్డు మరియు డ్రైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో సహకరించిన అధికారులకు, కాంట్రాక్టర్లకు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.“కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుంది. ప్రజల ఆనందమే మా ఆనందం. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరరావు, కొమ్మినేని కోటేశ్వరరావు, దుడికి సాంబయ్య, నాగులు మీరా,షేక్ రఫీ, కూరాకుల శోభారాణి, ములక సత్యవాణి, బెజవాడ కృష్ణా రెడ్డి,పాటిబండ్ల విజయ్, సాయి కృష్ణ,బాజీ తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు నమ్మవద్దు- నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం

### తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్.

**బద్వేలు డిసెంబర్,18 (లక్ష్యం న్యూస్):**
ఎలాంటి అపోహలు నమ్మవద్దని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని, తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేలు మండలంలోని తిప్పనపల్లె దళిత వాడలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.వైద్య సిబ్బంది బుధవారం రాత్రి నుండి లార్వా జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు.ఈ సర్వేలో పైపు లీకేజీలు డ్రైనేజీ సమస్యలు గుర్తించి వెంటనే సచివాలయ సెక్రెటరీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ప్రతి వీధిలో తడి ప్రదేశాలలో అప్డేట్, నీటి కుంటలలో ఆయిల్ బాల్స్, వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధికారులు రాజేష్ కుమార్ వినయ్ కుమార్ లు మాట్లాడుతూ గత అక్టోబర్ నుండి డిసెంబర్ కు వివిధ జబ్బులతో మృతి చెందారన్నారు. వీరిలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ దీర్ఘకాలికంగా బెడ్ రిడెన్ పేషంట్లు మృతి చెందారన్నారు. సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూఅనారోగ్యంగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలన్నారు. వైద్య సిబ్బంది పనిగంటలే కాకుండా అవసరమైతే 24 గంటలు పని చేసి ప్రజలకు



మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ మహేంద్ర రక్త పరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ చంద్రావతి హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు సి.హెచ్.ఓ ప్రభావతి ఏఎన్ఎం మల్లీశ్వరి సచివాలయం సెక్రటరీ ఆశలు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం స్మార్ట్ కిచెన్ విధానం

- ఇది ఒక మంచి వినూత్న కార్యక్రమం విద్యార్థులలో 'O' అనీమియా మన లక్ష్యం
- స్మార్ట్ కిచెన్ స్మార్ట్ హెల్త్ స్మార్ట్ చిల్డ్రన్స్ స్మార్ట్ న్యూట్రిషన్
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాష్ట్రముఖ్యమంత్రి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చే జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారికి అభినందనలు
- వైయస్సార్ కడప జిల్లా లో వినూత్నంగా అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానం ను 5 వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో వివరించిన
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి





**కడప బ్యూరోడిసెంబర్,18(లక్ష్యం న్యూస్):**
వై ఎస్ ఆర్ కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ విధానం దేశానికే ఆదర్శంగా కలదని ఈ విధానాన్ని జిల్లాలో అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. అమరావతి లో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో భాగంగా గురువారం రెండో రోజు బెస్ట్ ప్రాక్టీసెస్ సక్సెస్ స్టోరీ లపై ప్రజెంటేషన్ ఇచ్చిన ఆరు జిల్లాల కలెక్టర్లు వై ఎస్ ఆర్ కడప జిల్లా లో వినూత్నంగా అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానం గురించి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి... వైయస్సార్ కడప జిల్లాలో 136 పాఠశాలల్లో 10,322 మంది విద్యార్థులకు ఐదు స్మార్ట్ కిచెన్ ల ద్వారా నాణ్యమైన రుచికరమైన పోషక విలువలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ను అమలు,చేస్తున్నామన్నారుపౌష్టికాహారం విద్యార్థులకు వేడిగా రుచిగా అందించేలా ఈ స్మార్ట్ కిచెన్ కార్యక్రమాన్ని చేపట్టామని,ప్రతి మండలానికీ ఓ స్మార్ట్ కిచెన్ పెట్టి పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని,స్మార్ట్ కిచెన్ కోసం 3 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్, బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశామని వివరించారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా స్మార్ట్ కిచెన్ విధానాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రస్తుతం కడపలో 5 స్మార్ట్ కిచెన్లున్నాయని... ఈ స్మార్ట్ కిచెన్ విధానం నందు మోడ్రన్ కిచెన్ ఏర్పాటు చేసి వంట సిద్ధం చేసే వారు కూడా పూర్తి వ్యక్తిగత పరిశుభ్రత ఉండేలా వారికి డ్రెస్ కోడ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. 10 ఎండియు వాహనాల ద్వారా పాఠశాలలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నామని, ఐఎస్ఓ 9001 సర్టిఫికేషన్, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికేషన్ తో పాటు రెగ్యులర్ గా ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ ను పరిశీలించడం జరుగుతుందని వివరించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుకరించే రైతుల నుండి మధ్యాహ్న భోజనం పథకమునకు అవసరమైన వస్తువులను ప్రొక్యూర్మెంట్ చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 33 స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయబోతున్నామని,ఈ స్మార్ట్ కిచెన్ విధానం బాగుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రోత్సహించారని తెలిపారు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూవై ఎస్ ఆర్ కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ విధానం దేశానికే ఆదర్శంగా మారిందని, స్మార్ట్ కిచెన్ స్మార్ట్ హెల్త్ స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈ విధానాన్ని తీర్చిదిద్దాలని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని,స్మార్ట్ కిచెన్ ద్వారా తాజా, రుచికరమైన ఆహారం అందించటం, న్యూట్రిషనిస్టుల సహకారం తీసుకోవటం మంచి ఆలోచన అన్నారు. నాచురల్ ఫార్మింగ్ ను కూడా దీనికి ఇంటిగ్రేషన్ చేయటం చాలా బాగుందని స్మార్ట్ కిచెన్ కు సర్టిఫికేషన్ కూడా తీసుకోవటం అభినందనీయమని ,టీటీడీ తరహాలోనే తనిఖీ వ్యవస్థ ఉండాలనన్నారు.రైతు బజార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులు రావాలి. సర్టిఫికేషన్ తో పాటు డోర్ డెలివరీ వచ్చేలా ఉండాలి.స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్ వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందించాలని.కడపలోని అన్ని స్కూళ్లల్లో చిన్నారులకు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలనన్నారు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కడప లోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు చూపించామని ధర్మేంద్ర ప్రధాన్ కు స్మార్ట్ కిచెన్ విధానం నచ్చిందనన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని,స్మార్ట్ కిచెన్ ల నిర్మాణం కోసం జిల్లాలలో భూములను పరిశీలించాలని తెలిపారు.ఈ 5 వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ను వై ఎస్ ఆర్ కడప జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్చువల్ విధానంలో పాల్గొని వీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు.

# ఉడా కాలనీలో పాముల బెడద

- భయపడిపోతున్న స్కూల్ చిన్నారులు
- పట్టి పట్టని మున్సిపల్ అధికారులు





**తెనాలి డిసెంబరు 18 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**
తెనాలి చెంచుపేట ఉడా కాలనీలో విష సర్పాలు రోడ్లపై విహారం చేస్తున్నాయి, ఈ ప్రాంతంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు, రోడ్లపై సంచరిస్తున్న పాములను చూసి, భయపడిపోతున్నారు. ఎల్కేజీ నుండి ఆ పై స్థాయి క్లాసులు వరకు ఇక్కడ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. ఈ కాలనీలో కొన్నిచోట్ల, ప్లాట్లలో ముళ్లతుప్పలు పెరిగి, వాటిల్లో పుట్టల ఏర్పాటుతో స్థావరాలు ఏర్పరచుకుని, పట్టపగలే, పెద్ద పెద్ద విష సర్పాలు భయాందోళన కలిగిస్తున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియటం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, అధికారులు కాళీ ప్లాట్లలో మొలిచిన ముళ్ల తుప్పలను తొలగించాలని, వారు కోరుతున్నారు. ఈ విషయమై లక్ష్యం డెల్టా బ్యూరో తెనాలి మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ముళ్లతుప్పులు పెరిగిన కాళీ ప్లాట్లు యజమానులకు నోటీసులు జారీ చేసి, యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకుంటామని, వివరణ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం ఎమ్మెల్యే మాధవి

## కడప ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్'





**కడప డిసెంబర్,18 (లక్ష్యం న్యూస్):**
ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి అన్నారు.గురువారం కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' నిర్వహించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని, వారి నుంచి అర్జీలను స్వీకరించారు.సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, ఆదేశించారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# రావివారి పాలెం పిఎసిఎస్ ఆధ్వర్యం లో

## తాసిల్దార్ కు ఘన సన్మానం



**మోపిదేవి డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించినందుకు మోపిదేవి తాసిల్దార్ యం హరినాథ్ ను రావివారిపాలెం(మోపిదేవి) పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారుగురువారం ఉదయం మోపిదేవి రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ను కలిసి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వెంకటాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో 90% పైగా వరి కోతలు యంత్రము ద్వారా పూర్తిచేయగా, రైతులకు అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి నగదు చెల్లించడం జరిగింది అన్నారు. రైతులకు అవసరమైనంత మేర గోనెసంచులు, టార్పాలిన్లు పంపిణీ చేయడం , వాహనాలు సమకూర్చి ధాన్యాన్ని సకాలంలో రైతు సేవా కేంద్రం నుండి మిల్లు కు తరలించేలా పూర్తిస్థాయిలో సహకరించిన తాసిల్దార్ కు పిఎసిఎస్ చైర్ పర్సన్ శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసి శాలువా, పూలమాలలతో సత్కరించారు.

# మాస్టర్స్ అథ్లెటిక్స్ లో మెరిసిన లాశీ నవమి

## ఘనంగా సత్కరించిన మహిళాసంఘాలు





**గుంటూరు డిసెంబర్ 18 ( లక్ష్యంన్యూస్)**
ఈనెల 14 ,15 తేదీలలో బాపట్లలోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో గుంటూరు కు చెందినజాతీయ క్రీడాకారిణి లాశీ నవమి రెండు గోల్డ్ మెడల్స్ ,ఒక సిల్వర్ మెడల్ సాధించి గుంటూరుకు కీర్తి కిరీటం తెచ్చారు. ఈ సందర్భంగా ఆమెను నగరం పాలెం లో మహిళా సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు.బాపట్ల ఆర్ట్స్ కళాశాలలో జరిగిన పోటీలలో ఆమె విశేష ప్రతిభ కనబరిచారు .లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. ట్రిపుల్ జంపులో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే జావలిన్ త్రో లో సిల్వర్ మెడల్ సాధించారు. గతనెలలో సైతం చెన్నైలో జరిగిన ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో 22 దేశాలతో తలపడి ఆరు, ఏడు స్థానాల్లో నిలిచారు.క్రీడాభిమానుల మన్ననలు పొందారు. బాపట్లలో జరిగినరాష్ట్రస్థాయి పోటీల్లో నెగ్గిన ఆమెను ,అథ్లెటిక్స్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది .శుక్రవారం నాడు నగరంపాలెంలో మహిళా ,ప్రజా సంఘాల ప్రతినిధులు నవమిని సత్కరించారు. రాష్ట్రానికి, నగరానికి గర్వకారణంగా నవమి నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా నవమి మాట్లాడారు .ప్రపంచ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని, ఇండియాకు గోల్డ్ మెడల్ తేవడమే తన లక్ష్యమన్నారు. క్రీడ రంగంలోనే కాకుండా, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం తన నైజం అనిప్రకటించారు.టిడిపి అంగన్వాడి, డ్వాక్రా సాధికారిక పార్లమెంట్ కమిటీ చైర్మన్ గా విశేష సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. , తన ప్రతిభను అవహేళన , తన గోల్డ్ మెడల్సే సమాధానమని నవమి అన్నారూ. తనను సత్కరించిన మహిళా , ప్రజా సంఘాల ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు . భవిష్యత్తులో రాష్ట్రం తరఫున ,దేశం తరఫున ఆడి మెడల్స్ సాధించడమే తన లక్ష్యంమని నవమి .తన కోచ్ శివాజీ అందించినసహకారం , కృషితోనే ఈ విజయాలు సాధిస్తున్నట్లు ఆమె.



# మాచర్లలో రేషన్ షాప్ డీలర్ల తో తహసీల్దార్ సమావేశం

**మాచర్ల డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
మాచర్ల మండల పరిధిలోని అన్ని రేషన్ షాప్ డీలర్ల తో తహసీల్దార్ కిరణ్ కుమార్ మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా జరగాలని సూచించారు. ప్రతి లబ్ధిదారుడికి నిర్ణీత సమయంలో, నిర్ణీత పరిమాణంలో సరుకులు అందేలా డీలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.అదేవిధంగా మండలంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కార్డులు అందజేయాలని డీలర్లకు సూచించారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుతంగా వ్యవహరించడం చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని హెచ్చరించారు.సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ వాణి, ఆర్ ఐ అనిల్ , రేషన్ డీటి భాషా సంబంధిత అధికారులు, రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్ కిరణ్‌కుమార్ సూచించారు.

# రాజశేఖరస్వామి దేవస్థానంలో అన్నసమారాధన





**అవనిగడ్డ: డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
అవనిగడ్డలోని ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖరస్వామి దేవస్థానంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య) ఆహ్వానం మేరకు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖరస్వామిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కన్నయ్య, డైరెక్టర్లు అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, అవనిగడ్డ రమేష్, కోసూరు అవినాష్ వెంకట్రామ్ ను సత్కరించారు. అన్నదాన కమిటీ ప్రతినిధులు అరవా శ్రీనివాసరావు, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, ముళ్లపూడి శ్రీనివాసరావు, కొండవీటి గోవిందు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ను కలిసిన బొట్లా రామారావు



**ఒంగోలు,డిసెంబర్-18 (లక్ష్యం న్యూస్)**
కొండపి నియోజకవర్గం నకు చెందిన బొట్లా రామారావు ను వైఎస్సార్సీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్ర వైఎస్సార్సీపీ మీడియా ప్రతినిధి గా నియామకం చేయడంతో బొట్లా రామారావు వైఎస్సార్సీపీ పి ఏ సీ సభ్యులు, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించడమైనది.

# పోలియో కార్యక్రమంపై సమన్వయ సమావేశం.






**నాదెండ్ల,డిసెంబర్ -18 (లక్ష్యం న్యూస్):-**
మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వచ్చే ఆదివారం (డిసెంబర్ 21, 2025) నాడు మండలంలో జరగనున్న పోలియో ఆదివారం కార్యక్రమం విజయవంతం కావడానికి పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు కార్యక్రమ ప్రచారం, పోలియో చుక్కల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లు, పిల్లలందరికీ చుక్కలు వేయించేందుకు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయం అవసరమని వారు పేర్కొన్నారు.సమావేశం అనంతరం పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వై.వి.బి. కుటుంబరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, నాదెండ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి జ్ఞానేశ్వరి,అంగన్వాడీ పర్యవేక్షకురాలు నిర్మల కృష్ణ మాల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంటా గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే కొండ్రు మురళి

## సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి





**బిమధురవాడ, లక్ష్యం న్యూస్ డిసెంబర్ 18**
భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం మధురవాడ జోనల్ ఆఫీస్ లో నిర్వహించిన గ్రీవెన్స్ లో తన సమస్య తెలియజేయడానికి రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ హాజరు కావడం అందరి దృష్టిని ఆకర్షించింది. మురళీకి పీఎం పాలెంలో బాబా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (బిట్స్) కాలేజీ ఉంది. దీనికి సమీపంలోని స్మశానం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రీవెన్స్ లో గంటా దృష్టికి మురళీ తీసుకువచ్చారు. స్మశానానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీలించి శ్మశాన వాటికను ప్రత్యామ్నాయ స్థలానికి మార్చే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులకు గంటా శ్రీనివాసరావు సూచించారు. ఎండాడ, మధురవాడ తదితర ప్రాంతాల్లో బడ్డీలు తొలగించడం వల్ల 20 ఏళ్ల నుంచి ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేస్తూ వినతి పత్రాన్ని అందించారు. డ్రైయిన్లు, రోడ్లు కావాలని.. స్మశానాన్ని అభివృద్ధి చేయాలని.. తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాలని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, చిక్కాల విజయ్ బాబు, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, పి.వి.నరసింహం, జీవీఎంసీ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# నేడు సెమీ క్రిస్మస్ వేడుకలు

**బాపట్ల బ్యూరో డిసెంబరు 18 లక్ష్యం న్యూస్ 2025**
సెమీ క్రిస్మస్ వేడుకలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి జె. పార్థసారథి గురువారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు బాపట్ల ఉర్దూ ఘర్ కం షాదీ ఖానా కమ్యూనిటీ హాల్ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని పేర్కొన్నారు.

# అభివృద్ధికి శాశ్వత చిరునామా మండలి కుటుంబం

## -రాజశేఖర స్వామి వారి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య)

## ఘనంగా ఎంవీ కృష్ణారావు శత జయంతి

**అవనిగడ్డ: డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
అభివృద్ధికి శాశ్వత చిరునామా మండలి కుటుంబం అని రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖర స్వామి వారి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య) అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం అవనిగడ్డ వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి చైర్మన్ కన్నయ్య, డైరెక్టర్లు అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, అవనిగడ్డ రమేష్, గాలం దుర్గ, కోసూరు అవినాష్, వెణుతురుమిల్లి వెంకటేశ్వరరావు, గోళ్ళ హంస, విష్ణుబొల్ల లక్ష్మీ నరసమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ కన్నయ్య మాట్లాడుతూ దివిసీమ ప్రగతిలో నాడు మండలి వెంకట కృష్ణారావు, నేడు మండలి బుద్ధప్రసాద్ కృషి అపూర్వమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా తెలుగు రాష్ట్ర ప్రగతికి, మరోవైపు తెలుగు భాష వికాసానికి వెంకట కృష్ణారావు విశేష కృషి చేయగా, వారి తనయుడు బుద్ధప్రసాద్ తండ్రి బాటలో కృషి చేస్తున్నారన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, శివాలయం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబూరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివపార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మాజీ డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, కమ్మిలి సాయిభార్గవ్, దేగల రాఘవ, మండలి శివప్రసాద్, పిరాటి బలరాం, బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల



హరినాధబాబు, ముళ్లపూడి శ్రీను, ఆకుల సీతా మహాలక్ష్మి, బాలమ్మ, గరికపాటి హరిబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రామ్మోహన రావు, భోగాది బాలకృష్ణ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేశానికి సేవ చేయడం అభినందనీయం..

## గుడివాడలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు


















**గుడివాడ: డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
విదేశాలలో ఉంటూ మాతృదేశానికి సేవలు చేయడం అభినందనీయం అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.గురువారం ఉదయం ఉత్తర అమెరికా తెలుగు సంఘం సౌజన్యంతో గుడివాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కన్నతల్లి, మాతృభాష, మాతృభూమిని ఎప్పుడూ మరవకూడదని, విదేశాలలో ఉంటూ మాతృదేశంలోని పేద ప్రజల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, ఇది ఇతరులకు ఎంతో ఆదర్శం అన్నారు. మనిషి ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా మూలాలు మరచిపోకూడదని, సమాజానికి తిరిగి ఎంతో కొంత సేవ చేయడం ద్వారా జీవితం అర్థవంతంగా ఉంటుందన్నారు. సాధారణ రోజుల్లో చికిత్స కోసం తమ వద్దకు వచ్చే పేద ప్రజలకు అవసరం మేరకే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచిస్తూ, రోగులను ఓపికతో సావధానంగా ఆలకించి వైద్యం చేయాలన్నారు. కేవలం జబ్బు వచ్చిన తర్వాత వైద్యం చేయడమే కాకుండా అవి రాకుండా గ్రామాల్లో పర్యటించి ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. మంచి జీవన శైలి, ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చని చెబుతూ ప్రస్తుత రోజుల్లో యువత పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడిపోయి జంక్ ఫుడ్ తీసుకుని రోగాల బారిన పడుతున్నారన్నారు. అలాంటి సంస్కృతికి దూరంగా ఉండాలని, ఇంటి వద్ద వండిన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ అలవాటు చేసుకోవాలని క్రమం తప్పకుండా యోగా అభ్యాసనాలు, వ్యాయామం వంటివి జీవిత దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రీడలు, వ్యాయామం పట్ల మక్కువ పెంచుకోవాలని, మితిమీరి సోషల్ మీడియాలో గడుపుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దని యువతకు హితవు పలికారు.కార్యక్రమంలో గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల శాసనసభ్యులు వెనిగండ్ల రాము, డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఉత్తర అమెరికా తెలుగు సంఘం చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాయవరం గ్రామంలో రీసర్వేపై అవగాహన :

## తాసిల్దార్ కిరణ్ కుమార్



**మాచర్ల డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
మాచర్ల మండలం రాయవరం గ్రామంలో రీసర్వే అంశంపై తహసీల్దార్ కిరణ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు, సలహాలను పరిగణలోకి తీసుకొని ప్రతి భూభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు.భూ రికార్డుల సరిచూడడం, హద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అన్నారు. రీసర్వే ద్వారా భూములపై స్పష్టత ఏర్పడుతుందని, దీని వల్ల రైతులు, భూస్వాములకు ఉపయోగం చేకూరుతుందని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలకు సమాధానాలు ఇవ్వడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వాణి, ఆర్ఐ అనిల్, వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు. రీసర్వే పనులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్ కిరణ్ కుమార్ సూచించారు.

# కోటి సంతకాలు కాదు, ఓటి సంతకాలు: ప్రత్తిపాటి

- కోటి సంతకాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పెట్టినవెన్నో వైసీపీనేతలు సృష్టించినవెన్నో త్వరలోనే బయటపడుతుంది.
- తన హయాంలో మొక్కుబడిగా చేపట్టిన ప్రాజెక్టుల్లో ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల భాగస్వామ్యం లేదని జగన్ చెప్పగలడా?
- జగన్ ఒంటెత్తు పోకడలపై సొంతపార్టీ నేతలే తలలు బాదుకుంటున్నారు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,డిసెంబర్ -18 (లక్ష్యం న్యూస్):-** రాజకీయ ఉనికి కోసం వైసీపీ కోటిసంతకాల సేకరణ పేరుతో డ్రామాలు ఆడుతోంది.జగన్ వైసీపీ నేతలు గొప్పగా చెప్పుకుంటున్న కోటి సంతకాలు ముమ్మాటికీ ఓటి సంతకాలే. వాటిలో ప్రజలు స్వచ్ఛందంగా పెట్టినవి ఎన్నో వైసీపీ శ్రేణులు సృష్టించినవి ఎన్నో త్వరలోనే బయటపడుతుంది. సంతకాల ప్రతులు ఎప్పుడు తమకు చేరుతాయా అని వీధి వ్యాపారులు ఇప్పటికే ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.ప్రపంచం మెచ్చిన డెవలప్ మెంట్ మోడల్ పీ.పీ.పీ గురించి సామాన్యులకు అర్థమైనా జగన్ కు, వైసీపీనేతలకు దాని విశిష్టత, విస్తృత ప్రయోజనాలు తెలియకపోవడం నిజంగా సిగ్గుచేటు.మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని తప్పుపట్టడం తమ అజ్ఞానమో,అవకాశవాద రాజకీయమో వైసీపీ నేతలే చెప్పాలి.పీ.పీ.పీ విధానాన్ని గుడ్డిగా తప్పుపడుతున్న జగన్. వైసీపీనేతలు తమ హయాంలో చేపట్టిన మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ప్రైవేట్ భాగస్వామ్యం, ప్రభుత్వేతర వ్యక్తుల ప్రమేయం లేదని చెప్పగలరా? పీపీపీని సమర్థిస్తూ, పార్లమెంట్ స్థాయీ సంఘం చేసిన సిఫార్సులపై సొంతపార్టీ ఎంపీలతో నిరసన చేయించే దైర్యం జగన్ కు ఉందా?పార్లమెంటరీ కమిటీ సభ్యుడిగా,తన అభిప్రాయానికి విరుద్ధంగా,పీపీపీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన తన పార్టీ ఎంపీ గురుమూర్తిపై జగన్ చర్యలు తీసుకోగలడా? గతంలో పరకామణి చోరీ అసలు చోరీయే కాదని, చాలా స్వల్పం.అల్పమన్న జగన్ కు అదే అంశం యొక్క తీవ్రతపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు కుక్కకాటుకు చెప్పుదెబ్బలా తగిలాయనే చెప్పాలి. జగన్ ఒంటెత్తు పోకడ నిర్ణయాలపై సొంతపార్టీ నేతలే తలలు పట్టుకుంటున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువఖర్చులో నాణ్యమైన వైద్యవిద్య అందించాలన్న చంద్రబాబు నిర్ణయం జగన్ కు మింగుడు పడటం లేదు. గతంలో ఐటీ పరిజ్ఞానం, ఇంజనీరింగ్ విద్యను చంద్రబాబు పేదలు, సామాన్యులకు చేరువచేసి, ప్రతి ఇంటి నుంచి ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బయటకువచ్చేలా చేశారు. అదే విధంగా భవిష్యత్ లో మెడికల్ విద్యను సామాన్యులకు చేరువచేస్తాడన్న అక్కసుతోనే జగన్ పీపీపీ విధానాన్ని పనిగట్టుకొని మరీ వ్యతిరేకిస్తున్నాడని ప్రజలకు అర్థమైంది. అధికారంలో ఉన్నప్పటి నియంత్రత్వ పోకడలు జగన్ ను ఇంకా వీడలేదు. ప్రజల ఆలోచనలు. నిర్ణయాలు మారుతున్నాయనే స్పృహ లేకుండా జగన్ తీసుకుంటున్న ఒంటెత్తు పోకడ నిర్ణయాలపై సొంత పార్టీనేతలే తలలు బాదు కుంటున్నారు అని ప్రత్తిపాటి తెలిపారు.

## ఓటర్ల జాబితా పారదర్శకంగా నవీకరించడానికి రాజకీయ పక్షాల సహకారం అందించాలి:- తహసీల్దార్ హుస్సేన్



**చిలకలూరిపేట, డిసెంబర్ -18 (లక్ష్యం న్యూస్):-** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిపే సమావేశం గురువారం ఉదయం పట్టణ తహసీల్దారు కార్యాలయంలో జరిగింది.ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వారిని నూతన ఓటర్లుగా చేర్పించాలని, అలాగే చనిపోయిన ఓటర్ల వివరాలు,శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలు ఎప్పటికప్పుడు రాజకీయ పక్షాల ప్రతినిధులు స్థానిక BLO లకు అందించాలని పట్టణ తహశీల్దార్ హుస్సేన్ పార్టీ ప్రతినిధులను కోరారు. స్థానిక పార్టీ ప్రతినిధుల సహకారంతో ఓటరు జాబితా స్వచ్ఛీకరణ సాధ్యపడుతుందని, అలాగే 1200 ఓటర్లు పైబడిన పోలింగ్ బూత్ లను విభజించే ప్రక్రియ కూడా పూర్తి అయిందని, 2002 ఓటర్ల జాబితా తో ప్రస్తుత జాబితా మ్యాపింగ్ చేసే కార్యక్రమం కూడా దాదాపు పూర్తి అయిందని తెలిపారు. సమావేశంలో పార్టీల ప్రతినిధులు మురకొండ మల్లి బాబు, షేక్ అజహారుద్దీన్, విడదల శ్రీనివాసరావు,యం. రాధాకృష్ణ,రావు సుబ్రహ్మణ్యం,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై చనిపోయిన వ్యవసాయ కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలి.



**నాగాయలంక, డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్** నాగాయలంక మండలం పర్ర చివర గ్రామంలో తన పొలం నందు పనిచేస్తూ బుధవారం పాముకాటు గురై చనిపోయిన ఆరేవరపు వీర రాఘవయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కృష్ణా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు డిమాండ్ చేసినారు. వీర రాఘవయ్య కూలీ పనులు చేస్తూ వ్యవసాయమే ఆధారంగా జీవనం గడుపుతున్నాడు. భార్య ఇద్దరు ఆడపిల్లలు కలిగి ఉన్నాడు. కుటుంబానికి జీవన ఆధారంగా ఉన్న వీర రాఘవయ్య చనిపోవడం చాలా బాధాకరం. అధికారులు, ప్రతినిధులు స్పందించి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబానికి సహాయం అందేలా కృషి చేయాలని, కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేసినారు. వీరరాఘవయ్య మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించినారు.

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

## ఎమ్మెల్యే గంటాకు వినతిపత్రం అందజేసిన 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత



**మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 18** ఐదవ వార్డులో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జీవీఎంసీ జోన్ 2 కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నిర్వహించిన స్పెషల్ పిజిఆర్ఎస్ లో కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలైన మొల్లి హేమలత వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతం అయిన శారద నగర్ కాలనీలో కొండ ఎగువ భాగంలో త్రాగునీటి నిల్వ ట్యాంకు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, కొండ దిగువ ప్రాంతంలో కూడా నీటి సంపు నిర్మాణం చేపట్టి క్రింద సంపు నుండి పైపులైన్ ద్వారా ఎగువ భాగంలో ఉన్న త్రాగునీటి నిల్వ ట్యాంకుకు నీటిని పంపింగ్ చేసి తద్వారా కొండవాలు ప్రాంతాల్లో ఉన్న గృహాలకు త్రాగునీరు అందించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వివరించి వినతిపత్రం అందజేశారు. అలాగే వార్డు పరిధిలో గల స్వతంత్రనగర్ మరియు మారికవలస ఓజోన్ వ్యాలీ కాలనీలలో ప్రభుత్వం నిర్మించిన ఎన్టీఆర్ హుదూద్ ఇళ్లకు జీవీఎంసీ త్రాగునీరు అందించడానికి వెంటనే పైప్ లైన్లు వేయాలని, స్వతంత్ర నగర్ కాలనీలో త్రాగునీటి పైప్లైన్ మరమ్మత్తుల వలన త్రాగునీటి కొళాయి నుండి నీరు సరిగా రాకపోవడం వలన ప్రధాన పైప్లైన్ మార్చి కొత్త పైపులైన్ వేయవలసిన అవసరం ఉందని కావున వెంటనే పైపులైన్ పనులు ప్రారంభించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంబంధిత అధికారులకు త్రాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## రామచంద్రరావుకు నివాళి



**చీరాల డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్** అనారోగ్యంతో గుర్తించిన వైయస్సార్ సిపి ఉపాధ్యక్షులు సప్పిడి రామచంద్ర రావు పార్థివదేహానికి చీరాల వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించే ఓదార్చారు. కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమన్నారు.

# కేజీహెచ్ లో పేద రోగులకు దుప్పట్ల పంపిణీ





**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 18** విశాఖ కింగ్ చార్జి ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది అందరూ నర్సస్ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నిరుపేద రోగులకు మరియు సేవా వార్డు లో అనాధ రోగులకు చెలి రగ్గులను అందించడం జరిగినది. ఈ ఒక్క కార్యక్రమం కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరెన్టెంట్ శ్రీమతి డాక్టర్ ఐ వాణి ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరెన్టెంట్ రాధాకృష్ణ డాక్టర్ శ్రీహరి సి.ఎస్.ఆర్.ఓ , గ్రేడ్ వన్ నర్సింగ సూపర్డెంట్ పద్మావతి , ఏపీ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భవాని వరలక్ష్మి కేజీహెచ్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## రానున్న ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులతో తాసిల్దార్ కిరణ్ కుమార్ సమావేశం




**మాచర్ల డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్** రాబోయే పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐఆర్2026 ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మాచర్లలో తహసీల్దార్ కిరణ్కుమార్, ఏఈఆర్వోలతో కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీ, శుద్ధి ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టాలని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, అర్హత లేని ఓటర్ల తొలగింపు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారని తెలిపారు. వాటిని పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణ విజయవంతం కావాలంటే అన్ని వర్గాల సమిష్టి సహకారం ఎంతో అవసరమని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తహసీల్దార్ కిరణ్కుమార్ కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, వెల్దుర్తి తహసీల్దార్ రాజశేఖర్నాయుడు, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**గుంటూరు డిసెంబర్ 18 (లక్ష్యం న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమం శనివారం పర్యావరణ రంగంలో ఉపాధి అవకాశాలు అంశంపై స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని, జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ని ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం సాసా కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులతో నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి, వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను బలోపేతం చేయడంపై యువతకు అవగాహన కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. విద్యార్థులకు ఆయా అంశాలపై వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించాలన్నారు. శనివారం విజ్ఞాన మందిరంలో జరిగే కార్యక్రమంలో జిఎంసి స్టాల్స్ ని ఏర్పాటు చేస్తుందని, అందులో ఆయా డిపార్ట్మెంట్ల నుండి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలను ప్రతిబింబించేలా నమూనాలు సిద్దం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏపిపిసిబి, ఎస్సీ కార్పోరేషన్, ఎస్ఈఈడిఏపి, మెప్మా, విద్యాశాఖ, ఏపిసిపిడిసిఎల్, అగ్రికల్చర్, హార్టి కల్చర్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారులు, ఐటిసి ఫినిష్ నారాయణ, జిఎంసి డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఆంధ్ర మిషన్ లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మార్క్

## శుభ్రత - పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్న ఎమ్మెల్యే



**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట, డిసెంబర్ 18, లక్ష్యం న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా మార్చింది. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారతాన్ని సాకారం చేయడానికి 2014లో ప్రారంభమైన ఈ మిషన్, ఘన వ్యర్థ నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణం, పరిశుభ్రత అవగాహనపై దృష్టి సారించి దేశాన్ని మార్చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోనూ స్వచ్ఛ భారత్‌ను అనుసరించి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరాలు, గ్రామాల్లో శుభ్రతా కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం నరసరావుపేట కోర్టు ఆవరణలో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాన్ని నేరుగా పర్యవేక్షించారు. జేసీబీ యంత్రాలు, కార్మికుల సహకారంతో చెత్త, రాళ్లు, పిచ్చి మొక్కలను తొలగించి కోర్టు ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. శుభ్రతా కార్యక్రమం అనంతరం డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోర్టు ప్రాంగణంలోని టెన్నిస్ కోర్టులో టెన్నిస్ ఆడుతూ సరదాగా గడిపారు. ఆ తర్వాత మార్కెట్ సెంటర్‌లో చిరు వ్యాపారులను పలకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. “మీకు నేనున్నాను“ అంటూ భరోసా ఇచ్చి ప్రజలకు దగ్గరయ్యారు. స్వచ్ఛ భారత్ - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతను జీవనశైలిగా మార్చేందుకు డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేపట్టిన చొరవ స్థానికుల నుంచి హర్షధ్వానాలు అందుకుంటోంది. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య పాఠశాలలో హ్యాపీ క్లబ్ కార్యక్రమం

**మాచర్ల డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్** మాచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం హ్యాపీ క్లబ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ, 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారిని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములుగా చేశారు. తల్లిదండ్రులువిద్యార్థుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.సమావేశంలో భాగంగా సరదాగా ఆటలు, పాటలు, వివిధ రకాల పోటీలు నిర్వహించగా తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపల్ అయ్యప్పరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభ, ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హరిని డీన్ అనిల్, సీఐ ఇన్చార్జి శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. హ్యాపీ క్లబ్ కార్యక్రమం అందరినీ అలరించడంతో పాటు పాఠశాలతల్లిదండ్రుల మధ్య మంచి అనుబంధాన్ని పెంచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,19-12-2025

# అన్న క్యాంటీన్లలో సమయపాలన పాటించండి



**గుంటూరు డిసెంబర్ 18 (లక్ష్యం న్యూస్)**
అన్నక్యాంటీన్లల్లో ఆహార సరఫరాకి నిర్దేశిత సమయాన్ని పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం పల్నాడు బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో నాణ్యమైన, రుచికరమైన ఆహారం కేవలం రూ.5 అందించడంపై పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. క్యాంటీన్లలో సమయపాలన పాటించాలన్నారు. ఆహారం అందించే పాత్రలు, ప్లేట్ లు శుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రధానంగా ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలనికమిషనర్ ఆదేశించారు.

# గుండెపోటుతో కాలం చేసిన శానిటరీ ఇన్స్పెక్టర్



**చిలకలూరిపేట డిసెంబర్ - 18 (లక్ష్యం న్యూస్ ):-**
పట్టణంలోని పురపాలక సంఘంలో గత 30 సంవత్సరాల నుంచి శానిటరీ ఇన్స్పెక్టర్ గా రమణ రావు విధులు నిర్వహించడం జరుగుతుంది. గురువారం ఉదయం విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా గుండె నొప్పి రావడం జరిగింది. తోటి సిబ్బంది హటావోటిన పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన ఫలితం లేకుండా పోయింది.రమణారావు గుండెపోటు తో మృతి చెందారు. రమణారావు మృతితో మున్సిపల్ కార్యాలయంలో దిగ్భ్రాంతికి గురయింది. సహ ఉద్యోగులు పారిశుద్ధ్య కార్మికులు ఆయన భౌతికయానికి ఘన నివాళులు అర్పించారు.

# బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడికి 5 సం.ల జైలుశిక్ష, రూ.1,000 జరిమాన విధించిన బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి



**బద్వేలు డిసెంబర్,18 (లక్ష్యం న్యూస్):**
బి.కోడూరు పి.ఎస్ పరిధిలో 6 సం.ల క్రితం జరిగిన సంఘటనబి.కోడూరు పి.ఎస్ పరిధిలో 6 సం.ల క్రితం జరిగిన కిడ్నాప్ కేసులో ముద్దాయికి 5 సం.ల జైలుశిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వై.జె పద్మశ్రీ గురువారం తీర్పు చెప్పారు.కేసు వివరాలు:బి.కోడూరు పోలీస్ స్టేషన్.క్రైమ్ నెం & సెక్షన్ ఆఫ్ లా: 02/2019 (యూ/ఎస్ 366 ఐపీసీ).కేసు నెం: S.C. No. 205/2019.బి. కోడూరు మండలం, అక్కుపాలెం గ్రామానికి చెందిన 16 ఏళ్ళ మైనర్ బాలికను, 06.01.2019 న అదే గ్రామానికి చెందిన కంబగండ్ల ఓబయ్య ఏ నవీన్ (21 సం.) మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి అనుభవించాలనే ఉద్దేశ్యంతో అహోబిలం తీసుకువెళ్లాడు. కిడ్నాప్ పై వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బి.కోడూరు పి.ఎస్ అప్పటి ఎస్.ఐ ఘన మద్దిలేటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బాలికను కిడ్నాప్ చేసిన ముద్దాయిని గుర్తించి అరెస్టు చేసి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సదరు కేసును బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి వై.జె పద్మశ్రీ కేసును విచారణ జరిపి ముద్దాయిపై నేర నిరూపణ కావడంతో ముద్దాయికి న్యాయమూర్తి 5 సం.లు జైలు శిక్ష మరియు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.ఈ కేసును సమర్ధవంతంగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.కృష్ణ కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. సదరు కేసును సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకున్న బద్వేలు రూరల్ సి.ఐ కృష్ణయ్య, అప్పటి ఎస్.ఐ ఘన మద్దిలేటి ని కోర్టు కానిస్టేబుల్ రమణ, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ కిషోర్ కుమార్ లను వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

**హెచ్చరిక:**మహిళలు మరియు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు వారిపై ఇతర నేరాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారిపై రౌడీ షీట్లు తెరవడంతో పాటు, అవసరమైతే పీడీ యాక్ట్ (పి.డి. యాక్ట్) ప్రయోగిస్తామని ఎస్.పి హెచ్చరించారు.

# శ్రీ దత్త సాయి సన్నిధిలో శ్రీ గురు దత్తాత్రేయ హోమ పూజ:- డాక్టర్ పూస పాటి బాలాజీ





**చిలకలూరిపేట,డిసెంబర్ -18 (లక్ష్యం న్యూస్ ):-**
ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసి ఉన్న శ్రీ దత్త సాయి సన్నిధిలో గురువారం ఉదయం మాస శివరాత్రిని పురస్కరించుకొని లోక క్షేమం కోసం ప్రజలందరి ఆయురారోగ్య ఐశ్వర్యం భోగభాగ్యాల కోసం శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ గురు దత్తాత్రేయ మహాలక్ష్మి మృత్యుంజయ హోమాలు నిర్వహించడం జరిగింది. తదనంతరం మహిళా భక్తుల చే విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం జరిగింది. తదనంతరం అరవింద్ ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. మేడూరి ఉమామహేశ్వరరావు సిద్ధాంతి ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం డాక్టర్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ లోకక్షేమం కోసం నవగ్రహ సత హోమ పూజా కార్యక్రమాలు జరిగినవి అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రజలందరి యోగక్షేమాల కోసం ఈ లోక సమస్త సుఖినోభవంతు అనే హోమాన్ని ఉదయం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అయినవోలు హనుమంతరావు, భక్తులు, సిద్ధాంతాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న నరసరావుపేటలో GDCMS నూతన గోదాము, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

## వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట, డిసెంబర్ 18, లక్ష్యం న్యూస్ :**
గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (GDCMS) ఆధ్వర్యంలో నరసరావుపేటలో నిర్మించిన నూతన భవన సముదాయాన్ని రైతుల ప్రగతికి అంకితం చేసే కార్యక్రమం డిసెంబర్ 21న జరగనుంది. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వివరాలు వెల్లడించారు. చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయకత్వంలో సాగుతున్న ఈ సంస్థ, రైతుల సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకుని సహకార రంగంలో కృషి చేస్తోంది. నరసరావుపేట - సత్తెనపల్లి రోడ్డులోని GDCMS కార్యాలయ ప్రాంగణంలో 4 ఎకరాల విస్తీర్ణమైన స్థలంలో రూ. 5.56 కోట్ల వ్యయంతో నిర్మించిన 2600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాము, షాపింగ్ కాంప్లెక్స్, ప్రహరీ గోడ తదితర సౌకర్యాలను కలిగిన ఈ భవన సముదాయాన్ని డిసెంబర్ 21వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. GDCMS నూతన భవన సముదాయం నిర్మాణం ఆనందదాయకమని, ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాలమైన స్థలం, భవన నిర్మాణాలు కూటమి ప్రభుత్వ సహాయ సహకారాలతో సాధ్యమయ్యాయని పేర్కొన్నారు."అందరి కోసం ఒక్కరూ - ఒక్కరి కోసం అందరూ" అనే సహకార స్ఫూర్తితో రైతుల ఆధారమైన ఈ సంస్థ కొత్త మైలురాయిని సాధిస్తోంది. సహకార సంఘ సభ్యులు,రైతులు, సభ్యులు, ప్రజలు ఈ శుభకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సాదరంగా ఆహ్వానించారు.

# సింహగిరిపై వైభవంగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి 'స్వర్ణ పుష్పార్చన





**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 18:**
దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా, కోట్లాది మంది భక్తుల ఇష్టదైవంగా విరాజిల్లుతున్న సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో గురువారం "స్వర్ణ పుష్పార్చన" సేవ అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడింది.ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, డిప్యూటీ ఈఓ శ్రీమతి సింగం రాధ ఆధ్వర్యంలో, బి. సత్య శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ విశేష పూజా కార్యక్రమం జరిగింది.వేకువజామునే అర్చకస్వాములు అప్పన్న స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, సాంప్రదాయబద్ధంగా ప్రాతఃకాల పూజలు మరియు ఆరాధనలు నిర్వహించారు.శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు.వేద పండితుల మంత్రోచ్ఛారణలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ 108 బంగారు స్వర్ణ పుష్పార్చన విశిష్ట పుష్పాలతో స్వామివారికి అర్చన గావించారు. ఒక్కో సువర్ణ పుష్పాన్ని స్వామివారి చరణాల చెంత ఉంచుతూ అష్టోత్తర శతనామావళిని పఠిస్తుంటే, కల్యాణ మండపమంతా ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది.ఈ అపురూప వేడుకను కళ్లారా వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆర్జిత సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని పునీతులయ్యారు. వేద పండితుల ఆశీర్వచనాలు, మంగళాశాసనాలతో భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని స్వామివారి సేవలో తరించారు. సింహగిరి మొత్తం భక్తుల 'గోవింద' నామస్మరణతో మారుమోగింది.సదా స్వామివారి సేవలో,

# కిడ్స్ పాఠశాలలో టైఫాయిడ్ టీకా కార్యక్రమం



**మాచర్ల డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా భారత్ బయోటెక్ సంస్థ సహకారంతో స్వల్ప ధరలకు టైఫాయిడ్ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టీకా శిబిరాన్ని భారత్ బయోటెక్ (BBT) ప్రతినిధులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు ఆర్‌టిఎన్ డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ జ్వరమున్న విద్యార్థులు, ఎక్కువగా ప్రయాణాలు చేసే వారు, కార్మికులు, వైద్య సిబ్బందిలో టైఫాయిడ్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా టీకా వేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ టైఫాయిడ్ టీకా దీర్ఘకాల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవని తెలిపారు. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆమోదం పొందిన టీకా కావడంతో తల్లిదండ్రులు ఎలాంటి సందేహాలు లేకుండా పిల్లలకు వేయించుకోవాలని సూచించారు.రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆర్‌టిఎన్ తుమ్మల సత్యప్రసాద్ మాట్లాడుతూ భారత్ బయోటెక్ పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ టీకా కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే స్వచ్ఛమైన నీరు తాగడం, ఉడికించిన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ శాస్త్రి అతిథులను మేమెంటోతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎంవి పుల్లారావు, కోశాధికారి హనీఫ్, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, అనిల్‌కుమార్, రోటరీ సభ్యులు పఠాన్ నాగూర్ వలి, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం





**చిలకలూరిపేట డిసెంబర్ -18 (లక్ష్యం న్యూస్ ):-**
మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులుగుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి 13,14 వ వార్డుల్లో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్శులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులు పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన కల్వెట్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. శాసనసభ్యులు పుల్లారావు చేసిన అభివృద్ధిని వార్డు ప్రజలకు తెలియచేస్తు ప్రచారం చేయాలనీ,రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించేలా ఇప్పటినుంచే కార్యక్రమాలు చేయాలనీ మాట్లాడారు.



కార్యక్రమంలో,కో-క్లస్టర్ సయ్యద్ వహబ్,13 వ వార్డు అధ్యక్షులు నాగురా,14వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్మీ బాజీ, బారి, 13 వ వార్డు ఇంచార్జి బషీరుణ్,8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా,పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, వేటపాలెం సుభాని,పసుపులేటి రమేష్,షాహినా,మేధావి బాజీ,దాసరి కార్పొరేషన్ మెంబెర్ బ్రహ్మం, కరీమున్,షబ్బీర్,సుభాని, మౌలాలి,పట్టణ కార్యదర్శి శిఖ నాగరాజు, అజహారుద్దీన్,పిల్లి లెనిన్,గోల్డ్ సుభాని, శ్రీకాంత్,మద్దిబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు


Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# బుల్లెట్ ట్రైన్ పై అప్ డేట్...



**తిరుపతి, డిసెంబర్ 18,(లక్ష్యం న్యూస్ ):**
ఏపీ మీదుగా హైస్పీడ్ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. హైదరాబాద్ – బెంగళూరు మార్గంలో బుల్లెట్ రైలు నడపాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. అందులో భాగంగా ఈ మార్గంలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో మంగళవారం భూ పరీక్షలు నిర్వహించారు. ప్రతిపాదిత బుల్లెట్ రైల్వే లైన్ అనంతపురం జిల్లా మీదుగా వెళ్లే అవకాశం ఉండటంతో.. నిపుణులు పలుచోట్ల మట్టిని సేకరించి.. పరీక్షలు నిర్వహించారుఆంధ్రప్రదేశ్‌లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ఏపీలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. దక్షిణాదిలో పెద్ద నగరాలైన హైదరాబాద్ – బెంగళూరు, అలాగే హైదరాబాద్ – చెన్నై నగరాల మధ్య బుల్లెట్ రైలు నడపాలని కేంద్రం భావిస్తోంది. అందుకు అనుగుణంగా ఈ మార్గాల్లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. హైదరాబాద్ – బెంగళూరు బుల్లెట్ రైల్వే లైన్ ఏపీలోని అనంతపురం జిల్లా మీదుగా వెళ్తుంది. అలాగే హైదరాబాద్ – చెన్నై బుల్లెట్ రైల్వే లైన్ గుంటూరు జిల్లా మీదుగా వెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం అధికారులు కసరత్తు మొదలెట్టారుఅందులో భాగంగా అనంతపురం జిల్లాలో పరీక్షలు నిర్వహించారు. హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం భూసామర్థ్యాన్ని నిర్ధారించేందుకు అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం రోజున మట్టి పరీక్షలు చేశారు. అనంతపురం రూరల్ మండలం, బుక్కరాయసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలతో పాటుగా, సిద్దరాంపురం పరిసరాల్లో నిపుణుల బృందం మట్టి పరీక్షలు నిర్వహించింది. 40 పాయింట్ల వద్ద నుంచి మట్టి నమూనాలను సేకరించినట్లు సమాచారం.మరోవైపు దక్షిణాదిలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతిలను అనుసంధానం చేస్తూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గత కొంతకాలంగా కేంద్రానికి ప్రతిపాదిస్తున్నారు. ఈ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వే కూడా మొదలైందని ఇటీవల సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖపట్నంలో జరిగిన ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్ 2025లో భాగంగా చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దక్షిణ భారతదేశానికి కూడా బుల్లె?ట్ రైలు వస్తుందని చంద్రబాబు ఈ సందర్భంగా వెల్లడించారు. సర్వే కూడా పూర్తైందని.. హైదరాబాద్, చెన్నై, అమరావతి, బెంగళూరును కలుపుతూ దీనిని ఏర్పాటు చేస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు.ఈ నాలుగు నగరాల జనాభా కోట్లల్లో ఉందన్న చంద్రబాబు.. వీటిని అనుసంధానం చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌గా, అతిపెద్ద మార్కెట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బుల్లెట్ రైలు వస్తే దక్షిణాది ప్రాంత అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు మన దేశంలో తొలి బుల్లెట్ రైలును ముంబయి– అహ్మదాబాద్ మధ్య ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే దక్షిణాదిలోనూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేస్తే.. నాలుగు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని... వాణిజ్యం, వ్యాపారం. వర్తకం, సాంస్కృతిక, పర్యాటకంగా నాలుగు ప్రాంతాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

# వ్యక్తి దారుణ హత్య



**టంగుటూరు డిసెంబర్ 18 లక్ష్యం న్యూస్**
స్థానిక వడ్డేపాలెంలో నివాసం ఉంటున్న సెక్యూరిటీ గార్డ్ వెంకటరమణయ్య (55) ని గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి హత్య గావించారు. ఘటన స్థలాన్ని సింగరాయకొండ సిఐ టంగుటూరు యస్సై సిబ్బంది పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్కు సమాచారమా అందించారు. ఘటన స్థలాన్ని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ క్షుణ్ణంగా పరిశీలించి తగిన ఆధారాలను సేకరించారు. మృతుడు మద్రిపూడి మండలం కూచిపూడి గ్రామస్తుడుగా తెలుస్తుంది. ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో దుండగులు ప్రవేశించి వెంకట రమణయ్యను హత్యచేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. మృతుని భార్య గతంలోనే మృతి చెందగా ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. హైదరాబాదులో నివసిస్తున్న కుమారుడు తన తండ్రికి ఫోన్ చేయగా ఎంతసేపటికి రెస్పాండ్ కాకపోవటంతో అతని స్నేహితుడిని తండ్రి వద్దకు పంపడంతో హత్య ఉదంతం వెలుగు చూసింది. కాగా మృతుడు స్థానిక హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. కాగా పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతుని తలపై ఉన్న గాయాలను పరీక్షించి పంచినామా నిర్వహించి శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ కి తరలించటం జరిగింది.మృతుని కుమారుడు మధుసూదన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# నేడు మాచర్లలో ప్రజాదర్బార్



**మాచర్ల ఇంచార్జ్ : 18 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**
పట్టణంలోని నెహ్రూనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతోందని శాసన సభ్యుల వారి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. కావున సమస్యలపై అర్జీలు సమర్పించే కక్షిదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జీరాక్స్ తో హాజరై, వారి వారి సమస్యలను ఎమ్మెల్యే కు విన్నవించుకుని, పరిష్కరించుకోవాల్సిందిగా పేర్కొంది.

# జగన్ ను చుట్టుముట్టిన అగ్రిగోల్డ్ బాధితులు



**విజయవాడ, డిసెంబర్ 18, (లక్ష్యం న్యూస్ ):**
వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లోకి వస్తున్నారు కూడా. నిన్ననే విజయవాడలో ఇల్లు కూల్చివేత బాధితులను పరామర్శించారు. రేపు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ను కలవనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది. అలా సేకరించిన సంతకాలను ఏపీ గవర్నర్కు నివేదించనున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ప్రజా ఉద్యమాల దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు అని అర్థం అవుతోంది. కానీ ఆయనకు మునుపటి మాదిరిగా స్వేచ్ఛ ఉండే పరిస్థితి లేదు. ఎందుకంటే ఆయన ఐదేళ్లు పాలించారు. ప్రజలకు ఎన్నో రకాల హామీలు ఇచ్చారు. అందులో కొన్ని హామీలను మాత్రమే తీర్చగలిగారు. మిగతా వాటి విషయంలో మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవని తెలుస్తోంది. ప్రధానంగా అగ్రిగోల్డ్ సమస్య.2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రధాన కారణం అగ్రిగోల్డ్ బాధితులు. అప్పట్లో లక్షలాది మంది బాధితులు ఉండేవారు. పెద్ద ఎత్తున డిపాజిట్లు కట్టారు. కానీ అగ్రిగోల్డ్ యాజమాన్యం చేతులెత్తేసింది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు చేస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్దిపాటి మొత్తాన్ని బాధితులకు అందించి ఐదేళ్లపాటు కాలం గడిపేశారు. పైగా అదే అగ్రిగోల్డ్ భూములను వైసీపీ నేతలు కొనుగోలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో మైనస్ అవుతోంది. విజయవాడ తో పాటు పరిసర ప్రాంతాల్లో జగన్ పర్యటిస్తే ఇదే ప్రాధాన్య అంశంగా మారుతోంది.నిన్ననే జగన్మోహన్ రెడ్డి విజయవాడలోపర్యటించారు. ఇల్లు కూల్చివేతకు సంబంధించి బాధితులను పరామర్శించారు. ఆ సమయంలో ఓ మహిళ జగన్మోహన్ రెడ్డి వద్దకు వినతిపత్రంతో వచ్చింది. ఇల్లు కూల్చివేత బాధితురాలు అని భావించి జగన్మోహన్ రెడ్డి ఆమె గోడును తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే అగ్రిగోల్డ్ బాధితురాలు అని చెప్పడంతో తరువాత చూద్దాంలే అంటూ అక్కడ నుంచి పంపించేశారు. టాపిక్ డైవర్ట్ అవుతుందని చెప్పి ఆమెను పంపించడం విశేషం. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గతంలో ప్రతిపక్షాల విషయంలో ఇలాంటి మైండ్ గేమ్ లే ఆడాయి. అప్పట్లో నేతలు ప్రజాక్షేత్రంలోకి వస్తే ఏవేవో నిలదీత లకు ప్లాన్ చేసేది. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వస్తుంటే ప్రజలు గతాన్ని తవ్వే అవకాశం ఉంది. అప్పుడు టాపిక్ డైవర్ట్ అంటే కుదిరే పని కాదు. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి విషయంలో ఆయన తమ విషయంలో ఆడిన మైండ్ గేమ్ ను ప్రతిపక్షాలు సైతం ప్రయోగిస్తాయి. అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉండాల్సిందే.

**జగన్ గేర్ మార్చాల్సిందేనా**

పార్టీ పెట్టినప్పటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొని..జైలుకే వెళ్లినా తగ్గకుండా నిలబడిన నాయకుడిగా తమ అధినేతకు ఎలివేషన్ ఇచ్చుకుంటుంటారు ఫ్యాన్ పార్టీ నేతలు. కానీ 2024లో ఓడినప్పటి నుంచి వైసీపీ అధినేత ఫేస్ చేస్తున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఓ వైపు ఘోర ఓటమి..మరోవైపు లీడర్ల అరెస్టులు..ఇంకోవైపు తమ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై దర్యాప్తులు..ఇలా అన్నీ చుట్టుముట్టడంతో ఫ్యాన్ పార్టీ క్యాడర్ కాస్త నిరాశ, గందరగోళ పరిస్థితుల్లో ఉంది.నియోజకవర్గాల్లో లీడర్లు యాక్టీవ్‌గా లేకపోవడం ఒక సమస్య అయితే..మాజీ సీఎం జగన్ ప్రజాక్షేత్రంలోకి రాకపోవడంతో ఇప్పటికీ బౌన్స్ బ్యాక్ అవుతామో లేదోనన్న డైలమా వైసీపీ శిబిరంలో కనిపిస్తోందట. మరోవైపు వివేకా హత్య కేసు వెంటాడుతూనే ఉంది. లిక్కర్ స్కామ్ కేసు మథనపెడుతోంది. తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్, పరకామణి కేసు ఎప్పుడు ఏ టర్న్ తీసుకుంటుందో ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందోనన్న టెన్షన్ అయితే వదలట్లేదు.వైసీపీ అంతర్గతగా ఇన్ని సమస్యలు ఫేస్ చేస్తున్న క్రమంలో కూటమి దూకుడు పెంచుతోంది. ప్రత్యేకంగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పార్టీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రభుత్వ పరంగా సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ..ఇంకోవైపు పెద్ద పెద్ద ప్రాజెక్టులను ఏపీకి తెచ్చేందుకు ట్రై చేస్తూ..ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్‌ను క్రియేట్ చేసుకుంటున్నారు.అటు పార్టీ పరంగా కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం..పెండింగ్ నామినేటెడ్ పోస్టుల భర్తీ ఇలా అన్నింటిని క్లియర్ చేసి.. రెండేళ్ల పాలన పూర్తయ్యే సరికి ఇంకా స్పీడ్ పెంచాలని డిసైడ్ అయ్యారట. బలమైన ఈక్వేషన్లు..సామాజిక వర్గాలను తమ వెంటే నడిచేలా వ్యూహరచన చేస్తున్నారట. ఇలాంటి సిచ్యువేషన్‌లో అపోజిషన్ వైసీపీ పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. ఇప్పటికిప్పుడు పార్టీలో మరిన్ని మార్పులు తెస్తారా.? జగన్ తన తీరును ఇంకా మార్చుకుని జనంలోకి వస్తారా.? అనేది ఉత్కంఠ రేపుతోంది.టీడీపీ పరంగా చంద్రబాబు దూకుడు అలా ఉంటే..ఇన్నాళ్లు వైసీపీని పల్లెత్తు మాట అనడానికి కూడా ఇష్టపడని బీజేపీ..అటాక్ మోడ్‌లోకి వెళ్తామంటోంది. ఎన్డీయేకు ఏపీలో కూటమి చాలా ముఖ్యం. రాజకీయంగా వైసీపీ అవసరం అయితే అంతగా ఉండకపోవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ అధినేత జగన్‌తో బీజేపీ పెద్దలకు ఇంటర్నల్‌గా ఉన్న సన్నిహిత సంబంధాలే ఏపీలో కూటమి పెద్దలను కాస్త కలవరపెట్టాయట. లేటెస్ట్‌గా ప్రధాని మోదీ కామెంట్స్‌తో క్లియర్ కట్ క్లారిటీ వచ్చిందని అంటున్నారు.ఏపీ ఎంపీలతో మోదీ మాట్లాడుతూ వైసీపీని గట్టిగా టార్గెట్ చేయాలని చెప్పినట్లు మాట్లాడుకుంటున్నారు. దీంతో వైసీపీ మీద బీజేపీ జాతీయ నాయకత్వమే దూకుడు పెంచడానికి రెడీగా ఉందన్న సంకేతాలు పంపించారని అంటున్నారు. దాంతో బీజేపీ, వైసీపీ చీకటి దోస్తీ అంటూ నడుస్తున్న ప్రచారానికి చెక్ పెట్టినట్లేనన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటిదాకా మోదీ వైసీపీని పెద్దగా టార్గెట్ చేయలేదు. కానీ ఇప్పుడునున్న పరిస్థితుల్లో దేశంలో పొలిటికల్ ముఖచిత్రం మారుతోంది.ఏపీలో కూడా బీజేపీకి ఒక క్లారిటీ వచ్చిందని అంటున్నారు. వైసీపీని టార్గెట్ చేయకపోతే బీజేపీని కూటమి పార్టీలు స్ట్రాంగ్‌గా బిలీవ్ చేసే పరిస్థితి ఉండదు. అందుకే ఏపీలో కూటమి పార్టీలకు క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చేందుకే..వైసీపీ విషయంలో బీజేపీ స్ట్రాంగ్ రియాక్ట్ అవ్వాలని డిసైడ్ అయ్యిందంటున్నారు. ఇప్పటికైనా వైసీపీ అధినేత గేర్ మారుస్తారా.? లేక ఇలాగే వెయిట్ అండ్ సీ లైన్‌లోనే ఉంటారా.? అనేది ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కిడ్స్ పాఠశాలలో విద్యార్థి ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన

## మాట్లాడుతున్న డా : రాజశేఖర్ రెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ : 18 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ & రోటరీ క్లబ్ సంయుక్తంగా కిట్స్ పాఠశాలలో, విద్యార్థి ఆరోగ్య పరిరక్షణ కై భారత్ బయోటేక్ సంస్థ స్వల్ప ధరలకు 'టీకా ' కార్యక్రమం నిర్వహించింది.IMA అధ్యక్షులు Rtn Dr రామకోటయ్య మాట్లాడుతూ జ్వరమున్న విద్యార్థులకు, ఎక్కువగా ప్రయాణాలు చేసేవారికి,కార్మికులకు, వైద్య సిబ్బందికి టైఫాయిడ్ వస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు తెలుపుతూన్నాయన్నారు, శ్రీఅ. Dr. రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నూరేళ్ళ ఆరోగ్యానికి 'టీకా ' చాలా ఉపయుక్తమని, ఎటువంటి సైడె ఫెకట్స్ ఉండవని, ఇది ఔనూ ఆమోదంపొందినదిగా తల్లితండ్రులు గుర్తించలన్నారు, తదుపరి రోటరీ అధ్యక్షులు Rtn T. సత్యప్రసాద్ మాట్లాడుతూ BBT పర్యవేక్షణ లో కొనసాగుతున్న ఈ టీకా కార్యక్రమం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, స్వచ్ఛమైన నీరు – వుడికించిన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ శిబిరాన్ని BBT ప్రతినిధులు పర్యవేక్షించగా, కిట్స్ పాఠశాల ప్రిన్సిపాల్ శాస్త్రి అతిధులకు మేమేంటోలు బహుకరించి, దాన్యవాదాలు తెలిపిన ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ కార్యదర్శి In. M V పుల్లారావు, కోశాధికారి In హనీఫ్, In k. నాగేశ్వరావు,In p. శ్రీనివాసరెడ్డి, In అనిల్ కుమార్, రోటరీ సభ్యులు పఠాన్ నాగూర్ వలి, వైద్య సిబ్బంది, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిపై జనసేన దృష్టి...

ఏలూరు, డిసెంబర్ 18, **(లక్ష్యం న్యూస్ ):**
జనసేన సంచలన నిర్ణయాలను తీసుకుంటోంది. గతానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. క్షేత్రస్థాయి నుంచి బలపడాలని చూస్తోంది. జనసేన ఆవిర్భవించి పుష్కరకాలం అవుతోంది. 2014 ఎన్నికల నాటికి జనసేన ప్రకటన చేశారు పవన్ కళ్యాణ్. అయితే అప్పటికప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడం సాహసం అని భావించిన ఆయన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు. అయితే అలా ఈ పదేళ్లలో తొలుత అపజయాలు, ఆ తరువాత ఇప్పుడు ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం లభించింది. అయితే ఈ మొత్తం పరిణామ క్రమంలో ఆ పార్టీ క్షేత్రస్థాయిలో బలపడే ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు ఆ ప్రయత్నంలో ఉంది జనసేన. వార్డు, గ్రామ, పంచాయితీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేసింది.ప్రస్తుతం జనసేన కార్యదర్శిగా రామ్ తాళ్లూరి ఉన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా ఉండగా మరో ఇద్దరు మంత్రులుగా ఉన్నారు. 21 మంది ఎమ్మెల్యేలతో పాటు ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్సీలు సైతం కొనసాగుతున్నారు. అయితే ఇప్పుడు ఉన్నఫలంగా ఉన్న కమిటీలను రద్దు చేసింది జనసేన. మొన్ననే ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. అందుకే ఇప్పుడు ఉన్న కమిటీలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి వెంట నడిచిన వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యం ఇవ్వనన్నారు. కొత్తవారికి సైతం చోట్టిచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.జనసేన నాయకత్వం పై ఒక విమర్శ ఉండేది. క్షేత్రస్థాయిలో గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే చర్యలు చేపట్టడం లేదన్న అపవాదు ఉండేది. ఎంతవరకు పై స్థాయిలో ముందుకెళ్లడమే తప్ప కిందిస్థాయిలో పట్టించుకోవడంలేదని పవన్ కళ్యాణ్ పై ఎక్కువ మంది ఆవేదనతో ఉండేవారు. కానీ ఇప్పుడు గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. ప్రతి వార్డుకు ఇన్చార్జి తో పాటు గ్రామ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను నియమించడం ద్వారా జనసేనకు స్పష్టమైన బలం ఉంచుకునేలా చూస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో జనసేనకు ఓట్ల పరంగా మెరుగైన శాతం దక్కింది. సీట్ల పరంగా కూడా శతశాతం విజయం దక్కించుకుంది. అందుకే ఈసారి ఓట్లు పెరగాలి.. సీట్లు పెరగాలని ఆలోచన చేసి కమిటీలను ఏర్పాటు చేసినట్లు స్పష్టం అవుతోంది.

**టార్గెట్ జగన్ కంటిన్యూ....**

పవన్.. ప్రసంగాలతో రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. జనసేన ఆవిర్భావం నుంచి ఇప్పుడు డిప్యూటీ సీఎం వరకు.. ప్రసంగం ఏదైనా సరే.. ఎప్పుడైనా సరే.. సూటిగా, సుత్తిలేకుండా.. కౌంటర్‌కు ఎన్‌కౌంటర్ అన్నట్లుగా ఆయన మాటలు వినిపిస్తుంటాయ్. ఇప్పుడు కూడా అలానే వినిపిస్తున్నాయ్. ప్రత్యర్థి పార్టీకి కౌంటర్‌లు ఇవ్వడమే కాదు.. కూటమి పార్టీల ఐక్యతపై జరుగుతున్న ప్రచారానికి తన మార్క్ ఆన్సర్లు ఇస్తున్నారు పవన్. వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ మరింత ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు కనిపిస్తున్నారా అంటే.. వరుస పరిణామాలు అవును అనేలా అనిపిస్తున్నాయనే చర్చ జరుగుతోంది. పవన్ ప్రతీ ప్రసంగంలోనూ.. ఆచితూచి మాటలు, స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఐతే అక్కడ ఆయన మాట్లాడిన మాటలు.. రాజకీయంగానే కాదు.. పరిపాలనా పరంగానూ ఆసక్తి రేపుతున్నాయ్. పోలీసు వ్యవస్థను బెదిరించే ధోరణిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని పవన్ అన్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరిపైనా ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులపై జగన్ చేసిన వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ.. అలాంటి ప్రకటనలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని పవన్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి సర్కార్ అండగా ఉంటుందన్న భరోసా ఇచ్చారు. దీంతో ఇప్పుడు కొత్త చర్చ స్టార్ట్ అయింది. అంటే.. జగన్ ప్రతీ మాటను పవన్ సునిశితంగా పరిశీలిస్తున్నారా.. ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తూ కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నారా అనే చర్చ జరుగుతోంది.జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వడమే కాదు.. పవన్ ప్రసంగాన్ని చూసినప్పుడు కొన్ని ఆసక్తికర అంశాలు కనిపిస్తున్నాయ్. సీఎం చంద్రబాబుతో పాటు.. మంత్రి నారా లోకేశ్‌ను కూడా ఈ మధ్య తన ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు పవన్. ప్రభుత్వానికి అన్ని జిల్లాలు ఒక్కటేనని.. ఐతే ముఖ్యమంత్రికి ఎంత ప్రేమ లేకపోతే సత్యసాయి జిల్లాకు పరిశ్రమలు తెచ్చారు.. ఎంత అభిమానం లేకపోతే ప్రకాశం జిల్లాకు ఏఏఓ ప్రాజెక్టు ఇచ్చారంటూ చంద్రబాబు తీరును ప్రశంసించారు. అదే సమయంలో మంత్రి లోకేశ్ ప్రస్తావన తీసుకువచ్చారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన వేడుకలో.. లోకేశ్ లేకపోవటం పెద్ద లోటు అంటూ చెప్పుకొచ్చారు. ఇలా ఒక రకంగా కూటమి పార్టీల మధ్య మంచి సఖ్యత ఉంది.. ఒకరికొకరం సహకరించుకుంటున్నాం అనే సంకేతాలను కూడా తన ప్రసంగాల ద్వారా పార్టీ కేడర్‌లోకి పంపుతున్నారు పవన్. మరో పదిహేనేళ్లు కూటమిదే అధికారం అనే మాట విషయంలో ఎంత స్ట్రాంగ్ ఉన్నాననేది కూడా.. తన ప్రసంగాలతో చెప్తున్నారు పవన్.అప్పుడు విపక్ష నేతగా అయినా.. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా అయినా.. పవన్ మాటలో వేడి తగ్గలే.. తగ్గేదే లే అని జనసేన కార్యకర్తలు అంటున్నారు. ఇదంతా ఎలా ఉన్నా.. పవన్ కళ్యాణ్ ప్రతి మాటను లెక్కచేసి మాట్లాడుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. కూటమిలోని ప్రధాన నేతల మధ్య ఎలాంటి దూరం ఏర్పడకుండా చూసుకోవాలన్న ఆలోచన ఆయన మాటల్లో ప్రతిబింబిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. అదే సమయంలో ప్రత్యర్థుల వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండే వ్యూహం కూడా ఈ ప్రసంగంలో కనిపిస్తోందన్న చర్చ కొనసాగుతోంది.

